# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 30, మే 2025 16 పేజీలు






## వరి సాగులో తెలంగాణ

# నంబర్ వన్

### ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్లతో సుదీర్ఘంగా సమీక్ష హాజరైన మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్

కరీంనగర్,ప్రభాతవార్త: గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ పండని విధంగా అత్యధికంగా దేశ చరిత్రలోనే తెలంగాణ వరి సాగులో నంబర్‌వన్‌గా నిలిచిందని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి, కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కాళేశ్వరం, సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీలో నుంచి చుక్క నీరు రాకున్నా అధికారుల సహకారం ప్రభుత్వం చేపట్టిన పకడ్బందీ చర్యల వల్ల అత్యధికంగా వరి సాగైందన్నారు.

వివరాలు 2లో..

























# వరి సాగులో తెలంగాణ నంబర్ వన్






**కరీంనగర్,ప్రభాతవార్త:** గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ పండని విధంగా అత్యధికంగా దేశ చరిత్రలోనే తెలంగాణ వరి సాగులో నంబర్ వన్ గా నిలిచిందని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి, కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కాళేశ్వరం, సుందిళ్ల ,అన్నారం, మేడిగడ్డ బ్యారేజీ లో నుంచి చుక్క నీరు రాకున్నా అధికారుల సహకారం ప్రభుత్వం చేపట్టిన పకడ్బందీ చర్యల వల్ల అత్యధికంగా వరి సాగైందన్నారు. ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వానాకాలం పంటల సాగు సన్నద్ధతపై గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ,ఉమ్మడి జిల్లా కలెక్టర్లు ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే ఠాకూర్ మక్కన్ సింగ్,ఎమ్మెల్సీలు మల్కా కొమరయ్య చిన్నమైలు అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, భూభారతి,వరి ధాన్యం కొనుగోళ్లపై దాదాపు నాలుగు గంటల పాటు మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.

## మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ

ఖరీఫ్ సీజన్ లో ఎస్సారెస్పీ నీటి విడుదల ప్రణాళికలో స్థానిక ఎమ్మెల్యే, ఎంపిలను భాగస్వామ్యం చేస్తామన్నారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు సామర్థం సిల్ట్ కారణంగా తగ్గిందని, రాష్ట్ర ప్రభుత్వం పాలసీ ప్రకారం ఎస్సారెస్పీ రిజర్వాయర్ పూడికతీత, డీ సిల్టేషన్ ఆధునిక పద్దతుల్లో పూర్తి చేసి పూర్వపు సామర్థం తీసుకొని వస్తామని అన్నారు. అదేవిధంగా కడెం ప్రాజెక్టు తో పాటు ఇతర ప్రాజెక్టుల్లో సిల్ట్ తొలగించేందుకు అత్యాధునిక పద్ధతులను వినియోగిస్తామన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కాలువలు, తూములు, ఓటి మరమ్మత్తు పనులు ఓ అండ్ పి క్రింద పూర్తి చేయాలన్నారు. అందుకు సంబంధించి సాగునీటిపారుదల శాఖ అధికారులు తక్షణమే ప్రతిపాదన రూపొందించాలని వాటికి సంబంధించిన నిధులు వెంటనే మంజూరు చేస్తామని తెలిపారు.కరీంనగర్ జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని,మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ సాకారంతో ముందుకు వెళ్తానని ప్రకటించారు.28 మే నాటికి యాసంగి పంట కొనుగోలు కోసం రైతులకు రాష్ట్రంలో దాదాపు 13 వేల కోట్లు చెల్లించామని, గత ప్రభుత్వ హయాంలో ఇదే సమయం 2023 సంవత్సరానికి 3 వేల 500 కోట్లు మాత్రమే చెల్లించారని ఉత్తమ్ తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో రైతులకు మనం 2 వేల 782 కోట్ల చెల్లిస్తే 2023 లో 538 కోట్లు మాత్రమే చెల్లించారని అన్నారు.ప్రజా ప్రభుత్వం 28 మే నాటికి 67 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే , 2023 లో 46 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కోనుగోలు చేసిందన్నారు. సింగరేణి భూముల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. బండ్ల వాగు ఎత్తిపోతల పథకాన్ని వారం రోజులలో ప్రారంభిస్తామని, పాలకుర్తి ఎత్తిపోతల పథకం పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణ పనులకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు. నీరు అందుబాటులో ఉండి, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించే ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని అన్నారు. యాసంగి సీజన్ లో తెలంగాణ రాష్ట్రంలో 60 లక్షల ఎకరాల్లో 130 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందని,స్వతంత్ర భారతదేశంలో ఎక్కడ కూడా ఇంత పెద్ద ఎత్తున ధాన్యం సాగు జరగలేదన్నారు.దేశంలో వరి పండిస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ మొదటి స్థానంలో ఉందన్నారు. ప్రాజెక్టులలో ఉన్న నీళ్లు సమర్ధవంతంగా వినియోగించడం వల్ల పెద్ద ఎత్తున పంటలు పండాయన్నారు. సాగునీటిని పొదుపు క్రమంగా వాడటం వల్లే పెద్ద ఎత్తున పంటలు పండుతున్నాయన్నారు. యాసంగి పంట సన్న రకాల వడ్లను బాయిల్డ్ రైస్ గా మార్చేందుకు ప్రభుత్వం రైస్ మిల్లుల్లో ప్రతిపాదనలు ఆమోదిస్తుందన్నారు. ఈ ప్రణాళిక అమలుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోను చర్చిస్తామని తెలిపారు. నీటి పారుదల శాఖ పరిధిలో 1100 ఇంజనీర్లు, 1800 మంది లష్కర్లను నియమించామని అన్నారు. సాగునీటిపారుదల శాఖను పూర్తిగా రక్షణ చేశామని తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సాగునీటి శాఖను పూర్తిగా నిర్వీర్యం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సాగునీటి శాఖను సమగ్రంగా ప్రక్షాళన చేశామని స్పష్టం చేశారు. రోళ్ళ వాగు ప్రాజెక్టు అటవీ అనుమతులు వచ్చేలా జగిత్యాల జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అందుకోసం అవసరమైన ఉన్నతాధికారులతో నిత్యం సంప్రదింపులు జరపాలని ఆదేశించారు. ఆయా జిల్లాల కలెక్టర్లు రైతులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తమ ప్రభుత్వం కొనుగోలు చేసి తీరుతుందన్నారు. నారాయణపురం రిజర్వాయర్, కొండగట్టు ఎత్తిపోతల పథకం,, కలికోట సూరమ్మ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామన్నారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో రాజకీయాలు ఉండవని మంత్రి తెలిపారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమల్లో ప్రతిపక్ష ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలను కూడా తీసుకుంటామని మంత్రి చెప్పారు.రాజకీయాలు అతీతంగా తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని వివరించారు. తడిసిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, కలెక్టర్లు మరో వారం రోజులపాటు కొనుగోలు పట్ల ప్రత్యేక శ్రద్ధ కొనసాగించాలని తెలిపారు.జిల్లాలో అవసరమైన మేర ధాన్యం రవాణా కోసం వాహనాలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఎక్కడా లారీలు కొరత లేకుండా చూసుకోవాలని, కొనుగోలులో జాప్యం జరగవద్దని లారీల కొరత ఉన్నచోట ట్రాక్టర్లను ఏర్పాటు చేసి వెంటవెంటనే మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని ఆదేశించారు.భారతదేశంలో మొదటి సారిగా రాష్ట్రంలోనే 84శాతం జనాభాకు ఉచితంగా ఆరు కిలోల సన్న బియ్యం సరఫరా చేస్తున్నామన్నారు. దేశ చరిత్రలోనే విప్లవాత్మకమైన పథకమని సన్నబియ్యంతో పేదల కడుపు నింపుతున్నామని తెలిపారు. సన్న బియ్యం సరఫరా వల్ల రేషన్ అక్రమాలు గణనీయంగా తగ్గిపోతాయని, ప్రజలకు 100శాతం ఆహార భద్రత లభిస్తుందని అన్నారు.చీజ్యూడిషియల్ కమిషన్ నివేదిక ప్రకారం తప్పనిసరిగా చర్యలు ఉంటాయన్నారు. మీడియా మిత్రులకు ఎస్సారెస్పీ దగ్గర అందుబాటులో ఉన్న భూములు పంపిణీకి ఉన్న సమస్యలు పరిష్కరించి త్వరలోనే ఇంటి పట్టాలు కేటాయిస్తామని అన్నారు. కరీంనగర్ మీడియా మిత్రులు ఇండ్ల పట్టాల పంపిణీ విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దని,మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ తో చర్చించి త్వరలోనే పట్టాలు అందించే కార్యక్రమాన్ని చేపడతామన్నారు.

## మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా జరిగిందన్నారు. ప్రభుత్వ పాలన దక్షత కారణంగా దేశంలోనే అత్యధికంగా వరి పంట మన తెలంగాణ రాష్ట్రంలో సాగు జరిగిందని, అదే స్థాయిలో భారీ ఎత్తున కొనుగోలు కూడా చేశామని అన్నారు. ఎన్.డి.ఎస్.ఏ నివేదికను రాష్ట్ర ప్రభుత్వం తూచా తప్పకుండా పాటిస్తామన్నారు.అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల రూపాయల పరిహారం క్రింద 51 కోట్లు విడుదల చేశామని అన్నారు.తడిసిన ధాన్యం కూడా మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని, రైతులు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు.అకాల వర్షాలతో రైతుల నష్టపోకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో పెట్టాలన్నారు.భూ భారతి చట్టంతో పట్టాదారులకు ఎటువంటి నష్టం రాకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పట్టాదారులను భయభ్రాంతులకు గురి చేసి గతంలో పేరు మారిన పట్టాలు సైతం అసలైన అర్హులకు చేరాలన్నారు.మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు, భూమికి భూ దార్ కార్డు సర్వే నెంబర్, యాజమాన్యం, విస్తరణ, బౌండరి వివరాలు ఉండేలా అందిస్తామని అన్నారు.అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు అందాలని, పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక జరగాలని అన్నారు.జిల్లా కలెక్టర్లు పూర్తి బాధ్యత వహించి లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలన్నారు. ఆయా జిల్లాలో కలెక్టర్లు సమన్వయంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయాలని సూచించారు. సంక్షేమ పథకాల ఎంపికలో నిబంధనలు పాటించాలని అర్హులైన పేదలకు మాత్రమే లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. అనర్హులకు అందిస్తే మాత్రం అధికారులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ

గత పాలకుల హయాంలో రైస్ మిల్లుల వద్ద తూకం పేరుతో రైతులు అనేక ఇబ్బందులు గురయ్యారని , ప్రస్తుతం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ఎక్కడ ఇబ్బంది రాలేదన్నారు. మలక్ పేట, సూరమ్మ, మోతే నారాయణ పూర్, గౌరవెల్లి, దేవాదుల వంటి ప్రాజెక్టు పనులు వేగవంతం పూర్తి

### అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇండ్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా సర్వతముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

### పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తాం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

### ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్లతో సుదీర్ఘంగా సమీక్ష

### హాజరైన మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్

చేయాలని కోరారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోకి భూపాలపల్లి హనుమకొండ సిద్దిపేట జిల్లాలు వస్తాయని ఆయా జిల్లా కలెక్టర్లను సైతం ఉమ్మడి జిల్లా వారి సమీక్ష సమావేశాలకు అధికారులు ఆహ్వానించాలని పేర్కొన్నారు. కలెక్టర్లు రాకపోవడం వల్ల ఆయా ప్రాంతాల్లో ఉన్న సమస్యలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉండదని కలెక్టర్లు వస్తే వాటిపై చర్చించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో ఎక్కడ అవినీతికి ఆస్కారం లేదని అన్నారు. మన ప్రభుత్వం నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను సానుకూలంగా ప్రజల లోకి తీసుకొని వెళ్లాలని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి, సన్న రకం ధాన్యం 500 రూపాయల బోనస్, రేషన్ కార్డు సన్న బియ్యం సరఫరా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీకి అద్దె బస్సులు వేయడం వంటి అనేక పథకాలు అమలు చేశామని అన్నారు. కరీంనగర్ హుస్నాబాద్ నియోజకవర్గంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నిరక్ష ్యం వహించిందన్నారు. పదేళ్ల కాలంలో వందల ఇండ్ల నిర్మాణాలను సైతం పూర్తి చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 3500 ఇండ్లను ప్రతి నియోజకవర్గానికి కేటాయిస్తున్నదని తెలిపారు.

## కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ

జిల్లాలో వరి ధాన్యం కొనుగోలను రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పకడ్బందీగా నిర్వహించామన్నారు. ఈ సీజన్లో 325 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, మూడు లక్షల 3500 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. దాదాపు 95 శాతం వరి ధాన్యం కొనుగోలు పూర్తి అయ్యాయని, రెండు రోజుల్లో 100శాతం పూర్తి చేస్తామని చెప్పారు. జిల్లాలో వరి ధాన్యం విక్రయించిన 47 వేల మంది రైతుల ఖాతాలో 671 కోట్లు డబ్బులు జమ చేశామని తెలిపారు. గత సీజన్లో 2,65,000 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేశామని, ఈ సీజన్లో మూడు లక్షల 3500 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేశామని, గతంలో కంటే పెద్ద ఎత్తున వరి సాగు అయిందని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై ప్రత్యేక దృష్టిసారించామని జిల్లాలో మొదటి ఫేసులో 2027 మంజురయ్యాయని 990 మార్కింగ్ చేశామని తెలిపారు. 380 గ్రౌండింగ్ పూర్తి చేశామని, 346 ఇండ్లకు పేమెంట్లు కూడా ఇచ్చామని తెలిపారు. సెకండ్ ఫేసులో 5785 ఇండ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. జిల్లాలో యూరియా ఎరువులు విత్తనాల కొరత లేకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని గౌరవెల్లి ప్రాజెక్టు భూసేకరణ కోసం 75 కోట్ల అవసరమని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి కలెక్టర్ తీసుకొచ్చారు. అదేవిధంగా చొప్పదండి నియోజకవర్గం లోని నారాయణపూర్ ప్రాజెక్టు భూసేకరణ కోసం 23 కోట్ల నిధులు అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ నిధులు మంజూరు అయితే భూసేకరం పనులు వేగవంతంగా పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రత్యేక శ్రద్ధతో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు.

## జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ

జిల్లాలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పకడ్బందీగా చేపడుతున్నామని తెలిపారు. రైతులకు పంటల సాగులో ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. యూరియా ఎరువులు విత్తనాలు కొరత రాకుండా సంబంధిత అధికారులతో నిత్యం సమీక్షలు నిర్వహిస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. నకిలీ ఎరువులు విత్తనాలు బహిరంగ మార్కెట్లోకి రాకుండా అధికారులతో కలిసి ప్రత్యేక నిఘావిభాగం టాస్క్ఫోర్స్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. రైతులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందు ప్రణాళికలతో ఉన్నామని తెలిపారు. ధాన్యం కొనుగోలు కూడా దాదాపు పూర్తయ్యాయని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై దృష్టి పెట్టామని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే వేములవాడ నియోజక వర్గంలో పూర్తిస్థాయిలో సాగునీటి ఇబ్బందులు ఉండవన్నారు.

## సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు మాట్లాడుతూ

రబీ సీజన్ లో 242 కోనుగోలు కేంద్రాల ప్రారంభించి 2 లక్షల 50 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని గత సంవత్సరం కంటే ఇప్పటికే 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం అధికంగా సేకరించామన్నారు. వేములవాడ నియోజకవర్గంలో ఉన్న రవాణా సమస్య పరిష్కరించామన్నారు. రుద్రంగి మండలంలో పైరేట్ ప్రాజెక్టు కింద భూ భారతి ద్వారా 1200 భూ సమస్యలు స్వీకరించామని, వీటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్,పెద్దపల్లి అదనపు కలెక్టర్ జే.అరుణ, వివిధ శాఖల ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

# కటింగ్‌లతో రైతన్నను నిలువునా దోచిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం

**-రైతులను రాజుగా మార్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి**

**-ధాన్యం కొనుగోళ్లలో పెద్దపల్లి జిల్లా ముందంజ**

**-బోనస్ చెల్లింపుల్లోనూ పెద్దపల్లినే టాప్**

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

క్వింటాల్‌కు 10 నుంచి 15 కిలోల చొప్పున కటింగ్ పెట్టి గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతన్నను నిలువునా దోచిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను రాజుగా మార్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి వానాకాలం పంట సన్నద్ధత ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలు జిల్లాల కలెక్టర్లతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వర్షాకాలంలో తెలంగాణ రాష్ట్రంలో 1234 కోట్ల రూపాయలు సన్నవడ్లకు బోనస్‌గా చెల్లించగా, అందులో 114 కోట్ల రూపాయలు పెద్దపల్లి జిల్లాకే చెల్లింపులు చేయడం జరిగిందని చెప్పారు. అలాగే 59 కోట్ల రూపాయలు పెద్దపల్లి నియోజకవర్గానికి బోనస్ డబ్బులు అందాయన్నారు. ఈ చెల్లింపులు రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. జిల్లాలో 3.66 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించి 91శాతం డబ్బులను రైతులకు సకాలంలో అందించి ప్రభుత్వానికి ఎంతో పేరు ప్రతిష్టలు తీసుకురావడం జరిగిందన్నారు. ఎలాంటి కటింగులు లేకుండా ధాన్యాన్ని సేకరిస్తున్నట్లు చెప్పారు.ఇదే క్రమంలో ఇటీవల ధాన్యం కొనుగోలు సెంటర్ల ద్వారా సేకరించిన సన్న వడ్లను మిల్లర్లకు అప్పగించడం జరిగిందని, అయితే ప్రస్తుత సీజన్లో ఇట్టి వడ్లకు నూక శాతం ఎక్కువగా ఉంటుందని మిల్లర్లు



ఆందోళన చెందుతున్నారని ఎమ్మెల్యే విజయరమణ రావు మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉందని ఆయన మంత్రిని కోరారు.అలాగే పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం చేపట్టి సాగునీటి సమస్య లేకుండా చూడాలని మంత్రిని కోరారు. గత బిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో కాకతీయ కాలువకు ఎలాంటి మరమ్మతులు చేయలేదన్నారు. ప్రస్తుతం వరద కాలువ ద్వారా నీటి పంపిణీ చేసి రైతులను ఆదుకోవడమే కాకుండా రెండు టీఎంసీల నీటిని ఆదా చేయడం జరిగిందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించి నిర్మాణాలు పూర్తి చేయకుండా ఆర్థిక ఇబ్బందుల వల్ల వదిలివేసిన పేద కుటుంబాలకు చెందిన లబ్ధిదారులకు ప్రస్తుతం ఇందిరమ్మ ఇల్లు కేటాయించడంలో సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. ఈ సమస్యను పరిష్కరించి కొత్తగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించాలని కోరారు.

---

# కోరుట్లలో కత్తిపోట్ల కలకలం..

**-కత్తులతో దాడి చేసుకున్న తండ్రి కొడుకులు**

**-కొడుకు పరిస్థితి విషమం..**

**-తండ్రికి స్వల్ప గాయాలు**

కోరుట్ల, ప్రభాతవార్త :





కన్న తండ్రి ఆస్తి పంపకాల విషయంలో జరిగిన గొడవ కత్తిపోట్లకు దారి తీసిన సంఘటన కోరుట్లలో గురు వారం చోటు చేసుకుంది. స్థానికులు వివరాల ప్రకారం పట్టణంలోని వివేకా నంద రోడ్డు కాలనీకి చెందిన రాచకొండ దేవా భూమయ్యకు ఆయన చిన్న కుమారుడు నవీన్ తో ఆస్తి పంపకాల విషయంలో తరచూ గొడవలు జరుగు తున్నాయి. తనకు రావలసిన వాటాను పంచి ఇవ్వాలని నవీన్ తండ్రితో గొడవకు దిగగా, తండ్రి, కొడుకుల మధ్య వాగ్వాదం కత్తిపోట్లకు దారి తీసింది. కోపోద్రిక్తులైన తండ్రి కొడుకులు పరస్పరం దాడి చేసుకోగా కత్తిపొట్ల దాడిలో కుమారుడికి తీవ్ర గాయాలు కాగా తండ్రికి స్వల్ప గాయాలు అయ్యాయి. గమనించిన స్థానికులు ఇద్దరిని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి తరలించి చికిత్స అందించారు. నవీన్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం జగిత్యాల ప్రధానాస్పత్రికి తరలించారు. విషయం తెలిసిన పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు.

# మంచినీటి ట్యాంకు నిర్మాణానికి 90 లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే

**-ఎమ్మెల్యే విజ్జన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన నాయకులు**

ఓదెల ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో ప్రజలకు రక్షిత మంచినీటి సౌకర్యాన్ని విస్తృత పరిచేందుకుగాను అదనంగా ఓ.హెచ్. ఎస్.ఆర్ మంచినీటి ట్యాంక్ నిర్మాణానికి రూ.90 లక్షలు మంజూరు చేయిం చినట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు ఓదెల మండల కేంద్రంలో మంచినీటి సమస్య గురించి ప్రజలు ఎమ్మెల్యే విజయరమణ రావు దృష్టికి తీసుకు రావడంతో ప్రజలకు అవసరమైన దృశ్య జిల్లా కలెక్టర్ ను కోరడం జరిగింది ఎమ్మెల్యే తెలిపారు ఈ మేరకు వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తమ నిధుల నుండి తక్షణమే రూ.90 లక్షల రూపాయలు ట్యాంక్ నిర్మాణానికి మంజూరు ఇస్తూ గురువారం ఉత్తర్వులు ఇచ్చినట్టు ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు వెంటనే పనులు చేపట్టేందుకు మిషన్ భగీరథ ఈఈ కి కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారని వివరించారు. ఓదెల గ్రామానికి ప్రజల దాహార్తి తీర్చడానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మంచి పట్టుదలతోటి ప్రజలకు మంచినీటి సౌకర్యం కోసం మంచినీటి ట్యాంకు నిర్మాణానికి 90 లక్షల రూపాయలు మంజూరు చేసినందుకు గ్రామ ప్రజల తరఫున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి తోపాటు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు ఉన్నారు

# వ్యక్తి ఆత్మహత్య....

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలో టేకు రాంచందర్ (48) అనే వ్యక్తి మానసిక స్థితి కోల్పోయి గురువారం ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.... మండల కేంద్రములోని బుడిగ జంగాల కాలనీకి చెందిన టేకు రామ్ చందర్ గత 5 సంవత్సరాల నుండి మానసిక వ్యాధితో బాధపడుతు వైద్యం పొందుతున్నాడు. మానసిక వ్యాధి తీవ్ర తరం కావడంతో ఇంట్లో ఎవరు లేకపోవడంతో తాడుతో ఉరేసుకొని మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య భాగ్య లక్ష్మి, నలుగురు పిల్లలు కలరు. సమాచారం అందుకున్న శిక్షణ ఎస్ఐ సాయికృష్ణ సంఘటన స్థలాన్ని సందర్శించారు.

# నేరాలు-దారుణాలు

# దొంగతనం కేసులో నిందితునికి ఒక సంవత్సరం జైలు శిక్ష, జరిమానా

సిరిసిల్ల బ్యూరో,ప్రభాతవార్త:

దొంగతనం కేసులో నింది తునికి ఒక సంవత్సరం జైలు శిక్ష,రెండు వందల రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల మొదటి ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ గురువారం తీర్పువెల్లడించినట్లు సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ తెలిపారు.ఈసందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ....సిరిసిల్ల పట్టణం సిద్దార్థ నగర్ లో అద్దెకు ఉంటున్న ఏడపెల్లి శ్రీనివాస్ అనే వ్యక్తి సంక్రాంతి పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి తాళం వేసి తేదీ 11/01/2025 రోజున తన స్వగ్రానికి వెళ్లగా తేదీ.12.01. 2025 రోజున అందాల ఉదయం 9 గంటలకు శ్రీనివాస్ ఇంటి ఓనర్ అయిన పల్లెపాటి రాజేశ్వరరావు ఫోన్ చేసి ఇంటికి తాళం లేదు అని తెలుపగా శ్రీనివాద్ ఉరి నుండి వచ్చి చూసేసరికి ఇంటి యొక్క తాళం పగలగొట్టి ఉండగా లోపలికి వెళ్లి చూడగా బీరువా పగలగొట్టి బిరువాలో ఉన్న 70,000/ రూపాయలు మరియు రెండు తులాల వెండి మోళతాడు రాత్రి సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారని శ్రీనివాస్ సిరిసిల్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఏస్.ఐ శ్రీకాంత్ కేసు నమోదు చేసిన అనంతరం దర్యాప్తులో బాగంగా సీసీ కెమెరాల కిమ్మసారం సురేష్ ㅅ/ㅅ గట్టయ్య సుభాష్ నగర్ సిద్దిపేట అను నిందుతుణ్ణి అరెస్ట్ చేసి రిమాండ్ తరలించడం జరిగింది.అనంతరం కోర్టులో చార్జిషీటు దాఖలు చేయగా సి.ఎ్న.ఎస్.ఆర్.ఎస్.ఐ.శ్రావణ్ , కోర్టు కానిస్టేబుల్ నరేష్ నింది తుడుని కోర్టులో ప్రవేశపెట్టగా నిందితుడు నెరమును అంగీకరించినందున న్యాయమూర్తి ప్రవీణ్ నిందుతునికి ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రెండు వందల రూపాయల జరిమానా విధించినట్లు సిరిసిల్ల సీఐ కె.కృష్ణ తెలిపారు.

# కన్న తండ్రిని చంపిన తనయుడు

**-మేడిపల్లిలో దారుణహత్య**

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలకు సమీపంలో గల ఓ ఇంట్లో కుటుంబ కల హాలతో తండ్రి కొడుకుల మధ్య జరిగిన గొడవలో కొడుకు తండ్రిని చంపిన సంఘటన గురు వారం చేసుకుంది. స్థాని కుల వివరాల ప్రకారం మం డల కేంద్రానికి చెందిన అంగడి వెంకటేష్, గంగారెడ్డి మధ్య గత కొంత కాలంగా కుటుంబ కలహాలు చోటుచేసు కున్నాయి. ఈ క్రమంలో గురువారం మరో మారు తండ్రి కొడుకులు మధ్య వాగ్వాదం చెలరేగా కొడుకు అంగడి వెంకటేష్ పారతో తండ్రి గంగారెడ్డి తలపై బలంగా కొట్టడంతో అక్కడికక్కడే చనిపోయాడు. అనంతరం వెంకటేష్ మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో లొంగిపోయాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీస్ లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు. కొడుకు తండ్రిని ఎందుకు హతమార్చాడో వివరాలు తెలియాల్సి ఉంది.

# విద్యుత్ షాక్‌తో గేదె మృతి

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి మండలం నాగారం గ్రామానికి చెందిన నువ్వుల నాగయ్యకు చెం దిన గేదె విద్యుత్ షాక్ కు గురై మరణించింది. స్థాని కులు తెలిపిన ప్రకారం వివ రాలు ఇలా ఉన్నాయి. గ్రామ శివారులలో గల ఓ విద్యుత్ స్తంభానికి సపోర్టుగా అమర్చిన తీగకు విద్యుత్ సరఫరా అవ డంతో అటువైపు మేతకు వెళ్ళిన గేదె సపోర్టు వైరు తాగ డంతో షాక్ కు గురై మరణించింది. ప్రభుత్వం తమకు నష్టపరిహారం అందించాలని సదరు రైతు నాగయ్య కోరారు.

# వయోధికులకు టాస్కా ఆసరా

## సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



సీనియర్ సిటీజన్స్(వయో వృద్ధుల) కోసం మా తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ఆసరాగా ఉందని, వయోధికుల సంరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేయడం పట్ల తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అస్సోసియేషన్ చేశారు. గురువారం కోరుట్ల డివిజన్ కేంద్రంలోని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ కార్యాలయంలో వయోధికుల రక్షణ,పోషణ సంక్షేమ చట్టంపై హరి ఆశోక్ కుమార్ వయోధికులకు,వివిధ సంఘాల ప్రతినిధులకు అవగాహన కల్పించారు. సీనియర్ సిటీజేన్స్ హరి ఆశోక్ కుమార్ ఆవిష్కరించారు. వయో వృద్ధులు తమను నిరాదరిస్తున్న కొడుకులపై కోరుట్ల డివిజన్ టాస్కా సంఘానికి ఫిర్యాదు చేసిన కేసుల్లో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ నిరాదరణకు గురైన వయోధికులైన తల్లిదండ్రులు సంబంధించిన రెవెన్యూ డివిజన్ అధికారికి ఫిర్యాదు చేస్తే వారి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఆర్డీవో తీర్పును పాటించక పోతే 3 నుంచి 6 నెలల జైలు శిక్ష విధించే వీలుందన్నారు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లాలో ఆర్డీవో లు జగిత్యాల ఆర్డీవో పి.మధుసూదన్, కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి,మెట్ పల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్ లు వృద్ధుల కేసుల పరిష్కారం లో రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా నిలిచారని పేర్కొన్నారు.తమ తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అస్సోసియేషన్ రాష్ట్రంలో ప్రభుత్వం గుర్తింపు పొందిన అసోసియేషన్ అంటూ వయో వృద్ధులైన తల్లిదండ్రులకు అండగా ఉంటుందన్నారు.వయోవృద్ధుల చట్టం 2019లో చేసిన సవరణలను కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ఆమోదించాలని ,అందుకు రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా కోశాధికారి వేల్ముల ప్రకాష్ రావు,కౌన్సెలింగ్ అధికారి పి.సి.హన్మంత్ రెడ్డి,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం, కోశాధికారి ఎన్.లక్ష్మీ ్మ నారాయణలు, ఉపాధ్యక్షుడు ఎం.డి.సైఫోద్దిన్,సంయుక్త కార్యదర్శులు రాజయ్య, నాయకులు రాజేశ్వర్, సాబితలి,శ్రీరాములు,,కతలాపూర్ అధ్యక్షుడు అల్లూరి బాపురెడ్డి,మేడిపల్లి కార్యదర్శి ఎండి.బురాణోద్దీన్, వివిధ మండలాల,గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## తహాసీల్దార్ ను కలిసిన తెలంగాణ మీసేవ ఆపరేటర్స్

కోరుట్ల ప్రభాతవార్త :



కోరుట్ల మండల తహాశీల్దార్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణ చైతన్య ను తెలంగాణ మీసేవ ఆపరేటర్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ మీసేవ సేవలను ప్రజలకు అందించాలని కలిసి పని చేసుకుంటే ప్రజలకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్ద గంగారెడ్డి, అంబాల మనోహర్,కోరుట్ల అధ్యక్షుడు రాజేష్, బాబురావు తదితరులు ఉన్నారు.

# ఈ విద్యా సంవత్సరం నుండే నవోదయ తరగతులు ప్రారంభం

## ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం

కోరుట్ల, ప్రభాతవార్త:

నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో రెండు జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. కాగా ఇటీవల నిజామాబాద్ ఎంపీ అర్వింద్, ఎట్టి పరిస్థితుల్లో ఈ విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభించాలని నవోదయ అధికారులను ఆదేశించారు. దీంట్లో భాగంగా విద్యాలయాల శాశ్వత, తాత్కాలిక స్థలాలకు సంబంధించి అవసరమైన చర్యలు ప్రారంభించాలని నవోదయ విద్యాలయ సమితి డిప్యూటీ కమిషనర్ గోపాలకృష్ణ లేఖ రాశారు. జగిత్యాల జిల్లాలో శాశ్వత భవన నిర్మాణానికి కోరుట్ల మండలం శివారులో గల సర్వేనెంబర్ 923 లో తాత్కాలిక వసతి కొరకు కోరుట్ల పట్టణంలోని అల్లమయ్య గుట్టలో గల బీఎస్సీ హానర్స్ అగ్రికల్చర్ కాలేజ్, సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ ఎంపిక చేయబడ్డాయని ఆయన లేఖలో పేర్కొన్నారు. జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని ఎలాంటి వివాదాలు లేని కోరుట్ల శివారులోని 30 ఎకరాల భూమి నవోదయ విద్యాలయ సమితి పేరుపై బదలాయింపు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా శాశ్వత, తాత్కాలిక భవనాల్లో రోడ్లు, నీరు విద్యుత్, టెలి కమ్యూనికేషన్ లాంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని లేఖలో ఆయన పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి విద్యా సంస్థ తాత్కాలిక భవనంలో ప్రారంభమయ్యేందుకు అవసరమైన మరమ్మతుల పనుల స్థితిపై నివేదిక అందజేయాలని జవహర్ నవోదయ విద్యాలయ చొప్పదండి (కరీంనగర్) ప్రిన్సిపాల్ ను ఆదేశించారు.ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం నవోదయ విద్యాసంస్థను మంజూరు చేయడంతో పాటు ఈ సంవత్సరం నుండే



తరగతులు ప్రారంభమయ్యేలా చొరవ తీసుకోవడం పట్ల బీజేపీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూ ప్రధాని మోదీ, నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అరవింద్ చిత్రపటాలకుపాలాభిషేకం చేశారు. నవోదయ విద్యాలయ అడ్మిషన్స్ రేపటి నుండి ప్రారంభం కాబోతున్నా సందర్భంగా నవోదయ పాఠశాల కోరుట్లలో ఏర్పాటు చేయడం హర్షినియమని బీజేపీ జగిత్యాల అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, జిల్లా పదాధికారు వడ్డేపల్లి శ్రీనివాసన్, తిరుమల వాసు, కస్తూరి లక్ష్మీ ్మ నారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యల నవీన్ కుమార్, చెట్లపెల్లి సాగర్, ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్, వల్లాజీ నాగేష్, మాజీ కాన్సిలర్లు మాడవేణి నరేష్, పెండెం గణేష్, సీనియర్ నాయకులు చిరుమల్ల ధనుంజయ్, తునికి భాస్కర్, జక్కుల జగదీశ్వర్, పోతుగంటి శ్రీనివాస్, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఎలల నారాయణరెడ్డి, దళిత మోర్చ అధ్యక్షులు బెక్కం అశోక్, బూత్ అధ్యక్షులు తోట దుర్గ ప్రసాద్, తాహిర్, తోట రాజేశం, గజ్జి రంజిత్ బీజేవైఎం నాయకులు కలల సాయి చందు, దమ్మ సంతోష్, లోకేష్, ప్రశాంత్, అజయ్, మరియు పట్టణ బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇన్చార్జిలు, బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోరుట్ల బస్టాండ్‌లో ఖాళీగా ఉన్న షాపుల కొరకు టెండర్ల ఆహ్వానం

### -డిపో మేనేజర్ మనోహర్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



కోరుట్ల బస్టాండ్ లో ఖాళీగా ఉన్న షాపుల కొరకు టెండర్ల ఆహ్వానిస్తున్నట్లు కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ అన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ కోరుట్ల, కథలాపూర్, మేడి పల్లి పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు వర్తక, వాణిజ్య వ్యాపా రవేత్తలు కోరుట్ల బస్ స్టాండ్ లో ఖాళీగా ఉన్న 5 షాపులు, కథలాపూర్ లో 2 షాపులు, మేడిపల్లిలో 01 షాపు ల కొరకు టెండర్ ఫారములు కోరుట్ల డిపో మేనేజర్ ఆఫీసులో అమ్మబడుచున్నవని,ఆసక్తి గల అభ్యర్థులు కావలసిన షాప్ కొరకు టెండర్లలో పాల్గొనగలరన్నారు.

# మానసిక వేదనతోనే పంచాయతీ కార్యదర్శి మృతి

## రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు బలరాం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మంచిర్యాల జిల్లా ఇందన్ పల్లి గ్రామపంచాయతీలో కార్యదర్శిగా పనిచేస్తున్న ఎర్రోజు చంద్రమోళి పని ఒత్తిడి, మానసిక వేదన, ఆర్థిక ఇబ్బందులతోనే గుండెపోటుతో మృతి చెందాడని రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు బలరాం ఆరోపించారు. మంచిర్యాల జిల్లాలో పంచాయతీ కార్యదర్షి గా విధులు నిర్వహిస్తున్న జగిత్యాల పట్టణానికి చెందిన చంద్రమోళి బుధవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన అంత్యక్రియలు గురువారం నిర్వహించగా పంచాయతీ కార్యదర్శుల సంఘం సభ్యులు, టీఎన్జీవో, టీజీవో, ఇతర ఉద్యోగ సంఘాల నాయకులు అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా జగిత్యాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బలరాం మాట్లాడుతూ రాష్ట్రంలో సర్పంచ్ ల పదవీకాలం ముగిసినప్పటి నుండి పంచాయతీ కార్యదర్శులు రాత్రనకా పగలనకా కష్టపడుతూ గ్రామాలలో పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం నుండి బడ్జెట్ రాకపోయినా గ్రామ పంచాయతీల లో త్రాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ ఇతర అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రభుత్వము నుండి ఒత్తిడి వస్తుండడంతో స్వంతంగా డబ్బులు ఖర్చు చేసి బిల్లుల కోసం నెలల తరబడి ఎదురు చూడాల్సి వస్తుందని, గ్రాంట్ ఉన్నప్పటికీ ఆ బిల్లులు మంజూరు కాక పంచాయతీ కార్యదర్శులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. గుండెపోటుతో మృతి చెందిన చంద్రమోళికి ప్రభుత్వం నుండి దాదాపు నాలుగు లక్షల రూపాయలు బిల్లులు రావాల్సి ఉందని, ఈ విషయాన్ని ఎప్పటికప్పుడు



అధికారుల దృష్టికి, యూనియన్ నాయకుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకపోవడంతో చాలా రోజుల నుండి మానసిక వేదన అనుభవిస్తున్నాడన్నారు. ఓవైపు పని ఒత్తిడి, మరోవైపు ఆర్థిక ఇబ్బందులు, మానసిక వేదన తో చంద్రమోళి మృతి చెందాడని అన్నారు. చంద్రమోళి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లోఉన్న గ్రామపంచాయతీ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో మంచిర్యాల జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు పూదరి నరేందర్, బాబురావు, శ్రవణ్ కుమార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కందుకూరి రవిబాబు, టీఎన్జీవో జగిత్యాల అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు రామ్ కిషన్ రావు, నయీమ్ సిద్దిపేట జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మురళి , సంతోష్ నాయకులు శ్రీనివాస్ నాయక్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా ఇంటి నిర్మాణం, యువ వికాసం అమలు చేయాలి

-లబ్ధిదారుల సంఖ్య కుదింపునకు నిబంధనల కుట్ర
-జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత సురేష్

రాయికల్ ప్రభాతవార్త:




తెలంగాణా ప్రభుత్వం నిరుపేదలు, నిరుద్యోగులకై అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎలాంటి షరతులు లేకుండా అమలు చెయ్యాలని జిల్లా పరిషత్ తొలి ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో బీఆర్ఎస్ పట్టణ, మండల నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు కేవలం ప్రజలను మభ్య పెట్టె విధంగా ఉన్నాయని ఏద్దేవా చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం స్థలం కేవలం అరగుంట కే పరిమితం చేయడంతో ఇందిరమ్మ లబ్ధిదారులకు నిరాశే మిగిలే పరిస్థితి ఏర్పడింద న్నారు. ప్రభుత్వం నిబంధనలు అతిక్రమిస్తే బిల్లులు చెల్లించకపోవడం దురదృష్టకరమన్నారు. అరగుంట లో ఇల్లుకడితే బంధువులు వస్తే మెదిలే స్థలం ఉండదని, నిర్మాణం స్థలం పెంచి తధాను గుణంగా రూ. 5లక్షలు ఇవ్వడంతో పాటు, అర్హులైన వారందరికీ పథకం వర్తింపచెయ్యాలని డిమాండ్ చేశారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డాక ఉమ్మడి రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ గృహనిర్మాణ బిల్లులను అప్పటి టీఆరెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెల్లించిందని గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లకు మూడు రంగులు వేసి కాంగ్రెస్ ప్రభుత్వమే కట్టించిందన్నట్లుగా ప్రచారం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. ఇత్తేసీ పొత్తు కూడిన చందంగా కాంగ్రెస్ పాలన ఉందని విమర్శించారు. నిరుద్యోగ యువతి, యువకుల కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అమలులో కూడా క్లారిటీ లేదని, ఓ వైపు సిబిల్ స్కోర్ కు సంబంధం లేదంటూనే మరో వైపు సిబిల్ స్కోర్ ఉన్న వారినే అర్హులుగా ఎంపిక చేశారన్నారు. ఇంటర్వ్యూ ల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తూ యువతని ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. పథకం అమలు కూడా దశల వారీగా ఉంటుందనే ప్రచారం నడుస్తున్న తరుణంలో స్పష్టమైన విధి విధానాలు ప్రకటించి అర్హులైన ప్రతిఒక్కరికి ప్రకటించిన రుణ పరిమితి కీ తగ్గట్టుగా సబ్సిడీ రుణలు అందించాలని వసంత రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణఅధ్యక్షుడు అనిల్, మండల అధ్యక్షులు బర్కం మల్లేష్, కోఆర్డినేటర్ శ్రీధర్‌రెడ్డి, మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్ లు రాణి, సాయికుమార్, ఉదయశ్రీ, మైనార్టీ మండలఅధ్యక్షులు చాంద్ పాషా, మాజీ ఎంపీటీసీ లు నాగరాజు, రాజేందం ౯గౌడ్, మాజీకౌన్సిలర్ శ్రీరాముల సత్యనారాయణ, మహేందర్, నాయకులుగంగారం ప్రశాంత్ రావు సోహెల్ శ్రీను గంగాధర్ రామచంద్రం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మిగులు భాషా పండితుల పదోన్నతులకు కృషి చేస్తా

టీచర్ ఎమ్మెల్సీ మల్కా కొంరయ్య

రాయికల్ ప్రభాతవార్త:



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొంరయ్య గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలో జరుగుచున్న ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాలను సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు పక్షాన రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ ఎమ్మెల్సీ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ భగవద్గీత ప్రదానం చేసి, వినతిపత్రం సమర్పించారు. ఈ వినతిపత్రం లో 1/2005 అక్ట్ రద్దు చేసి భాషోపాధ్యాయులకు నియామకం తేది నుండి నోషనల్ సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలని, 24 సంవత్సరాల సర్వీసు పూర్తి అయిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు గెజిటెడ్ హెదా కల్పించాలని ప్రాథమిక పాఠశాల ల్లో హిందీని ప్రవేశపెట్టి తెలుగు హిందీ పండితులను నియమించి, మిగిలిన భాషాపండితులందరికి పదోన్నతులు కల్పించాలని, 60 శాతం పి.ఆర్.సి ని ప్రతిపంపజేసి పెండింగ్ డి.ఎ. లు, పెండింగ్ బిల్లులు మంజూరు చేయించాలనే తదితర సమస్యలు పరిష్కరించాలని కోరడంతో ప్రభుత్వం దృష్టికి తీసుకపోయి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## జిల్లా పాస్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా లాజరస్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా ఫాస్టర్స్ అసోసియేషన్ సమావేశం గురువారం జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణంలోని గోవిందుపల్లి యేసు రక్తం మినిస్ట్రీ చర్చిలో నిర్వహించారు. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా ఫాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జగిత్యాల జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా బడుగు లాజరస్, ఉపాధ్యక్షులుగా ఎదురి జాన్‌పాల్, పల్లికొండ గిద్యోను, గజ్జల శామ్యూల్, ప్రధాన కార్యదర్శి ఎలగందుల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి దూలూరి ప్రసాద్, సహా సంయుక్త కార్యదర్శి గా మల్యాల నరేశ్, గుగ్గు లవత్ గంగారెడ్డి, మ్యక మహేశ్, కోశాధికారిగా విరిగిరాల చంద్ర నీలయ్య, సహాయక కోశాధికారిగా కంకణాల రాజ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రెడవెన జయరాజు, సహాయక ఆర్గనైజింగ్ సెక్రటరీ గా కొత్తూరు ఇస్తారు, సహాయక ఆర్గనైజింగ్ సెక్రెటరీగా మెలుగూరి రమేశ్, మీడియా కన్వీనర్ గా కె.వి మోహన్ రావు, సహాయక మీడియా కన్వీనర్ గా ఆరెల్లి యాదిద్య, లీగల్ అడ్వైజర్ గా డాక్టర్. ఏ. ఎజ్రా మల్లేశం, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఒరుగంటి డేవిడ్, భువనగిరి ప్రకాశ్, పుప్పాల రాజకుమార్, పసుల అరోను, బైరి యేషయ్య, పల్లికొండ బర్నబాస్, బాలె దేవయ్య, సామ వినయ్ సాగర్, కొత్తూరి మైకెల్ ను ఎన్నుకున్నారు.

## ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలి

తడిచిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలి

బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగశ్రావణి

బీర్‌పూర్, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని పలు గ్రామాలలో బిజెపిరాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి పర్యటించారు. గత కొన్ని రోజుల కురుస్తున్న అకాల వర్షాలతో మండలంలో కొనుగోలు కేంద్రంలో తడిసిన వరి ధాన్యాలను పరిశీలించి రైతులతో ముఖాముఖి చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో జాప్యంతో రైతులు అరిగోసలు పడుతుంటే అకాల వర్షాలకు దాన్యం తడిసి ముద్దయి కన్నీళ్లు పెట్టుకుంటే ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా వారిని ఆదుకోకపోవడం దారుణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏలాంటి ప్రోత్సాహం లేకున్నా రైతులు కష్టపడి పంట పండిస్తే సకాలంలో కొనుగోలు చేయలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల ఇంచార్జ్ పాత రమేష్, మండల అధ్యక్షులు అడేపూ నర్సయ్య, ఘర్షకుర్తి రమేష్, బండారి రవి, ప్రభాకర్ రెడ్డి, తాటి తిరుపతి ప్రశాంత్, శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ దేవాలయంలో ఘనంగా బోనాల పండుగ

జగిత్యాలరూరల్, ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ మోర పల్లి గ్రామంలో గురువారం రోజున పోచమ్మ దేవాలయం లో ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు గ్రామంలో ఆడపడుచులందరు అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బోనాలు తీశారు పెద్ద ఎత్తున అమ్మవారికి నైవేద్యాలు ఒడి బియ్యాలు సమర్పించారు ఈ కార్యక్రమంలో అన్ని కుల సంఘాల నాయకులు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

-నాణ్యత ప్రమాణాలు పాటించాలి
- ఎమ్మెల్యే సంజయ్ కుమార్


జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



నాణ్యత ప్రమాణాలతో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణ 7,8 వార్డులలో 25 లక్షలతో అభివృద్ధి పనులకు గురువారం జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ భూమి పూజ చేశారుఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణాన్నీ గతంలో కన్నా రెట్టింపు నిధులతో అభివృద్ధి చేశాంప్రణాళిక ప్రకారం చట్ట బద్ద అనుమతులతో నిర్మాణాలు చేపట్టాలి మౌలిక సదుపాయాలు కల్పన ద్వారానే పట్టణం అభివృద్ధి...జిల్లా గా ఏర్పడ్డ తర్వాత పట్టణం నలువైపులా విస్తరించడం జరిగింది. చుట్టూ పక్కల గ్రామాల శివారు ప్రాంతాలు పట్టణంలో కలపడం జరిగింది పట్టణ పరిశుభ్రతఅభివృద్ధి విషయం లో రాజీ పడే ప్రసక్తే లేదు...ఉమ్మడి జిల్లా లో అత్యధిక నిధులు జగిత్యాల కు మంజూరు అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి తో కలిసి పనిచేస్తున్న...ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన ,మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, గిరి నాగభూషణం, మాజీ కౌన్సిలర్ లు మల్లవ్వ తిరుమలయ్య, రేణుక మొగిలి, మాజీ కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్, డి ఈ నాగేశ్వర్ఌ అనిల్, మెప్మ ఏ ఓ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ లు, వార్డు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ జగిత్యాల్ జిల్లా ఆధ్వర్యంలో విశ్వకర్మ లెజెండరీ అవార్డ్ గ్రహీతకు ఘన సన్మానం

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలో అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ జగిత్యాల్ జిల్లా అధ్యక్షులు చింతల రాజేశ్వర్ విశ్వకర్మ లెజెండరీ అవార్డ్ పొందిన సందర్భంగా వారిని అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ కార్యవర్గం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో కార్యవర్గ సభ్యులు కోరుకంటి సాయికృష్ణ, శివనూరి రాకేష్, గాజోజు సంతోష్, పొనగంటి రంజిత్, కొత్తపల్లి రఘు, పడాల నరేష్, రాజేష్ లు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త :



జగిత్యాలలో ని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీకళాశాల ఇంగ్లీష్ జీవిత నైపుణ్యాలు మానవీయవిలువలు కంప్యూటర్ పరిజ్ఞానం అనే అంశాలపై ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ గునుక శ్రీలత తెలిపారు ఉన్నతి ఫౌండేషన్ గురుకుల సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. డిగ్రీ ఫెయిల్ అయిన చదువుతున్న విద్యార్థులతోపాటు చదువు మధ్యలో మానేసిన 16 నుండి 25 సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఈ శిక్షణకు అర్హులని ఆసక్తి గల కళాశాల పూర్వ విద్యార్థినులు ఈనెల 30వ తేదీలోపు ఈ కళాశాలలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా చూడాలి

**జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి ప్రమోద్ కుమార్**

**జగ్గసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా చూడాలని,సాధారణ ప్రసవాల గూర్చి గ్రామాల్లో అవగాహన కల్పించడంతో పాటు,ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందే సేవలను ప్రజలకు వివరించాలని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ అన్నారు. మండలంలోని జగ్గసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా వైద్యాధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంల తో సమీక్ష సమావేశం నిర్వహించారు.అలాగే వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని , గర్భిణీ స్త్రీలకి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సాధారణ కాన్పుల వల్ల కలిగే లాభాలపై గ్రామాలలో అవగాహన కలిగించాలని సిబ్బందికి సూ చించారు.ఓపి వివరాలు అడిగి తెలుసుకుని, ఆసుపత్రికి వచ్చిన ప్రజలతో మాట్లాడి అక్కడ అందు తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. మందుల స్టోర్ రూమ్ పరిశీలించి స్టాక్ వివరాలు అడిగి తెలుసుకుని, రికార్డులను పరిశీలించారు.ల్యాబ్ ను పరిశీలించి టి హబ్ కు పంపిస్తున్న శాంపిల్,క్షయ వ్యాధి సంబంధిత కేసుల వివరాలను అడిగి తెలుసు కుని రికార్డులను పరిశీ లించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవలు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ప్రగతిని సిబ్బందిని అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. వర్షాకాలం ఆరంభంలో తీసుకోవలసిన జాగ్రత్త లను సిబ్బందికి సూచించారు,అలాగే ఫీవర్ సర్వే, సీజనల్ వ్యాధుల గురించి అప్రమ త్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు దోమల నివారణ,దోమల వల్ల వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్ర మంలో మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి,ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

## ఆత్మకూర్ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా తిరుపతి

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని ఆత్మకూర్ గ్రామ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా దుద్దుల తిరుపతి తో పాటు కార్యవర్గాన్ని గురువారం సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈసందర్భంగా గ్రామంలోని మున్నూరుకాపు ఫంక్షన్ హాల్ లో సంఘ సభ్యులు సమావేశమై కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ప్రకటించారు.అధ్యక్షులుగా దుద్దుల తిరుపతి,ఉపాధ్యక్షులు సుక్క సంజీవ్, కోశాధికారి సూర ఇస్తారు,కార్యదర్శి గాండ్ల శ్రీధర్ లను ప్రకటించారు. ఈసందర్భంగా అధ్యక్షుడు తిరుపతి మాట్లాడుతూ..సంఘం అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి సభ్యుల సహకారంతో కృషి చేస్తానని అన్నారు. ఈసమావేశంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి వెళ్లిన వారిని తిరిగి పార్టీలోకి చేర్చుకోము

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో లబ్ది పొంది కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన వారిని ఎవరినీ తిరిగి బిఆర్ఎస్ పార్టీ లోకి చేర్చుకునే ప్రసక్తే లేదని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు.పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెట్‌పల్లి పట్టణ బీఆర్ఎస్ నాయకులతో గురువారం జిల్లా అధ్యక్షుడు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ..రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని,కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ రావు,మాజీ కౌన్సిలర్లు బంగారుకాళ్ళ కిశోర్,మన్సూఖాన్,నాయకులు శ్రీనివాస్ గౌడ్,సుధాకర్ గౌడ్,హనుమాండ్లు, సత్యం,వొజ్జెల శ్రీనివాస్,బర్ల రమేష్,జరుపుల రాయల్,మొరపు తేజ,జక్కం బాబు,గజం రవి,సోమిడి రఘు,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



తెలంగాణలో అత్యధిక జనాభా కలిగి ఉండి, ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే బలమైన శక్తిగా ఉన్న మున్నూరు కాపు సామాజిక వర్గానికి మంత్రివర్గంలో చోటు కల్పించకపోవడం విచారకరమనీ, తక్షణమే మున్నూరుకాపు సామాజిక వర్గానికి చెందిన ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు త్వరలో విస్తరించబోయే రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని జగిత్యాల జిల్లా మున్నూరుకాపు యువజన నాయకులు సిఎం రేవంత్ రెడ్డికి గురువారం పత్రిక ద్వారా విజ్ఞప్తి చేశారు. నామినేటెడ్ పోస్టుల్లోనూ సముచిత స్థానం కల్పించి మున్నూరు కాపు సామాజిక వర్గానికి తగు న్యాయం చేకూర్చాలని జగిత్యాల జిల్లా మున్నూరు కాపు యువజన నాయకులు సిఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా మున్నూరుకాపు యువత విభాగం జిల్లా అధ్యక్షుడు శేర్ నర్సా రెడ్డి, మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంగు గంగాధర్, జిల్లా మున్నూరుకాపు యువజన నాయకులు బూరుగు గంగారెడ్డి పటేల్, బొడ్ల రాజేందర్, జెట్టి రూపేష్ రాజు పటేల్, బొడ్ల రాహుల్, వొల్లాడపు లింబాద్రి, ఎశమేని గణేష్, కలాల రవి, వంగ రాజు, పుప్పాల రాజేందర్ పటేల్, బెజ్జంకి నవీన్ , తదితరులు పాల్గొన్నారు.

## గోవధ చట్టరీత్యా నేరం

**-మండల పశువైద్యాధికారి మనీషా**



మెట్ పల్లి,ప్రభాతవార్త:

గోవధ చట్టరీత్యా నేరమని,అక్రమంగా గోవులను రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని మండల పశువైద్యాధికారి కొమ్మెర మనీషా పటేల్ అన్నారు.బక్రీద్ పండుగ నేపథ్యంలో పశు సంవర్ధక శాఖ,పోలీస్ శాఖ అధ్వర్యంలో మండలంలోని బండలింగాపూర్ గండిహనుమాన్ వద్ద ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ ను గురువారం మండల పశువైద్యాధికారి డాక్టర్ మనీషా పటేల్ సందర్శించి వాహనాలను తనిఖీ చేశారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఆంధ్రప్రదేశ్,తెలంగాణ గోవధ నిషేధ,పశు సంరక్షణ చట్టం 1977 ప్రకారం గోవులను, దూడలను (మగవి,ఆడవి)ఎట్టి పరిస్థితులలో ఉద్దేశ్యపూర్వకంగా చంపకూడదని, ఎద్దు,దున్న,గేదె మొదలైన వాటిని చంపాలంటే వాటి వయస్సు ఖచ్చితంగా 14 సంవత్సరాలు దాటి ఉండాలన్నారు.అలాగే వ్యవసాయానికి,బ్రీడ్ డెవలప్మెంట్ కి పూర్తి నిరుపయోగంగా వున్నాయని ప్రభుత్వము నియమించిన పశు వైద్యుడు ధ్రువీకరించిన సర్టిఫికెట్ ఇవ్వాలని, ప్రభుత్వ వైద్యుడి సర్టిఫికేట్ ఉన్నప్పటికీ వాటిని ప్రభుత్వ అనుమతి వున్న కబేళా (పశువధశాల)లలో మాత్రమే వధించాలన్నారు.ఇండ్లల్లో ఎక్కడ పడితే అక్కడ పశువులను వధించడం,మాంసాన్ని విక్రయించడం నేరమని,ఇలా చేస్తే కాగ్నిజబుల్ నేరం కింద వస్తుందన్నారు.అక్రమ గోవుల రవాణ వాహనాలు కనబడగానే, ప్రజలు వాటిని ఆపి 100కి కాల్ చేసి,పోలీస్ వారికి తప్పనిసరిగా సమాచారాన్ని ఇవ్వాలని, పట్టుకున్న గోవులను పోలీసులు సురక్షి తంగా రిజిస్టర్ అయిన గోశాలకు తరలించాలని,అలాగే అక్రమ రవాణ చేస్తున్న వారిమీద, అమ్మినవారు,కొన్నవారి మీద శిక్ష పడేలా కేసు నమోదు చేయాలని విధి నిర్వహణలో ఉన్న పోలీసులకు తెలియచేశారు.

## ఇందిరమ్మ ఇండ్లను సకాలంలో పూర్తి చేసుకోవాలి

ప్రభాతవార్త-కొనరావుపేట:

ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు సకాలంలో పూర్తి చేసుకోవాలని తహసిల్దార్ వరలక్ష్మి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, కోరారు కోనరావుపేట మండలం కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గుపోసి మాట్లాడారు ప్రభుత్వ కొలతల ప్రకారం ఇండ్లను నిర్మించుకోవాలని లబ్దిదారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ రెడ్డి ప్రజాప్రతినిధులు కోనరావుపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల పెల్లి ప్రభాకర్ ఏ ఈ సాయి ప్రియ కార్యదర్శి సాయి కృష్ణ మార్కెట్ డైరెక్టర్లు మాందాల లింబయ్య ప్రభాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు చందనగిరి గోపాల్ గొట్టె రుక్మిణి సింగల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి మండల జిల్లా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## సింగరేణి మారుపేర్ల డిపెండెంట్ల ముందస్తు అరెస్టులు సరికాదు

**జిఎల్‌బికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ.కృష్ణ**

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి విజిలెన్స్ వద్ద పెండింగ్‌లో ఉన్న మారు పేర్లను సరిచేసి తమ ఉద్యోగాలు ఇవ్వాలని కొంతకాలంగా పోరాడుతున్న మారుపేర్ల డిపెండెంట్లను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గోదావరిఖని పర్యటన సందర్భంగా గురువారం ఉదయం గోదావరిఖని, టైటింక్లయిన్‌కాలనీలో ముందస్తుగా అరెస్టు చేయడాన్ని ఐఎఫ్‌టియు అనుబంధ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (జిఎల్‌బికెఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ.కృష్ణ ఒక ప్రకటనలో ఖండించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి అధికారంలో రాక ముందే ఏడవ గ్యారెంటీగా ప్రజాస్వామ్య పునరుద్దరణ హామీ ఇచ్చారని, కానీ ఆ హామీ అమలుకు నోచుకోవడం లేదని, బాధితులంతా సింగరేణి కార్మికుల పిల్లలు సర్వీస్ కాలంలో జరిగిన పొరపాట్ల వలన వారంతా విజిలెన్స్ ముందు దోషులుగా నిలబడ్డారని, సింగరేణి యాజమాన్యం కేసులను తేల్చకుండా, పరిష్కరించకుండా కాలయాపన చేస్తూ ఉండటం వలన ఇటీవల వారంతా ఆందోళన బాట పట్టారని, కానీ వారి ఆందోళనలు సింగరేణి యాజమాన్యం చెవికి ఎక్కడం లేదని, పైగా వారిని ఈ రకంగా అరెస్టులు చేసి మానసికంగా హింసించడం కూడా సరైంది కాదని, అరెస్ట్ చేసిన వారందరినీ వెంటనే విడుదల చేయాలని అన్నారు.

## ఎమ్మెల్యే గడ్డం వివేక్ కు మంత్రి పదవి ఇవ్వాలి

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో త్వరలో చేపట్టబోయే మంత్రివర్గ విస్తరణలో ఎమ్మెల్యే గడ్డం వివేకు స్థానం కల్పించాలని జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు దోసల చంద్రం కోరారు. గురువారము గంభీరావుపేమండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. దివంగత గడ్డం వెంకటస్వామి కుమారుడైన వివేక్ కాంగ్రెస్ పార్టీకి ఎంతో విధేయులుగా ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. త్వరలో జరిగే మంత్రివర్గ విస్తరణలో వివేక్ కు మంత్రి పదవి వచ్చేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. వివేక్ కు మంత్రి పదవి కల్పిస్తే దళిత సామాజిక వర్గానికి ఎంతో మేలు చేసినట్లు అవుతుందన్నారు.

## ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



వరి పంటతోపాటు 14 రకాల వాణిజ్య పంటలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర పెంచడాన్ని హర్షిస్తూ మండల బిజెపి నాయకులు గురువారము గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీ రాభిషేకం నిర్వహించారు. మండల బీజేపీ అధ్యక్షుడు కోడే రమేష్ అధ్యక్షతన స్థానిక అమరవీరుల స్తూపం ప్రధాన రహదారిలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోని అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని సదుద్దేశంతో దేశ రక్షణతో పాటు, రైతు క్షేమమే లక్ష్యంగా ప్రతి ఏటా కేంద్ర ప్రభుత్వము కనీస మద్దతు ధర పెంచుతుంది అన్నారు. 60 ఏళ్లు పాలించిన కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 2014 కంటే ముందు వరికి మద్దతు ధర 1350 రూపాయలు ఉండగా, 11 సంవత్సరాలలో రూ. 1039 పెంచి ప్రస్తుతం ధర రూ. 2389 లు పెంచిన ఘనత బిజెపి ప్రభుత్వానిదేనని అన్నారు. రైతుల పెట్టుబడి సాయం పెంచినందుకు ప్రధాని నరేంద్ర మోడీకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మండల శాఖ అధ్యక్షుడు గంట అశోక్, బిజెపి నాయకులు రాజు గౌడ్, డాక్టర్ సత్యనారాయణ, నాగరాజ్ గౌడ్, శ్రీనివాస్, నర్సింలు, వర్షా గౌడ్, విగ్నేష్ దేవేందర్ యాదవ్, స్వామి, నారాయణ, శంకర్, ప్రశాంత్ రాజు, పుల్యా నాయక్, నరేష్ లతోపాటు పలువురు రైతులు నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీలో జిల్లా ఫస్ట్

*సిరిసిల్ల, మే 29, ప్రభాతవార్త*

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీలో రాజన్న సిరిసిల్ల జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా అధికారులను మంత్రులు అభినందించారు. జిల్లాకు మంజూరు అయిన 7862 ఇండ్లకు గాను 7808 అలాట్మెంట్ ఆర్డర్లు లబ్దిదారులకు అందజేశారు. వేములవాడ నియోజకవర్గంలో ఫేజ్1,2 లో కలిపి 2575 ఇండ్లు, సిరిసిల్ల నియోజకవర్గంలో ఫేజ్1,2 లో కలిపి 3608 ఇండ్లు, చొప్పదండి నియోజకవర్గంలోని బోయినపల్లి మండలంలో ఫేజ్1,2 లో కలిపి 820 ఇండ్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యంతో కలిసి, మానకొండూర్ నియోజకవర్గంలోని ఇల్లంతకుంట మండలంలో ఫేజ్1లో 42 ఇండ్ల మంజూరు పత్రాలు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి కలెక్టర్ పంపిణీ చేశారు. ఫేజ్ 2లో 763 మంజూరు పత్రాలు ఇవ్వనున్నారు. ఫేజ్ 1 కింద జిల్లాలో మొత్తం 439 ఇండ్లు మంజూరు చేయగా, 135 ఇండ్లు వివిధ దశల్లో ఉన్నాయి. జిల్లాలోని 11 మండలాల్లో మొదలు పెట్టిన మోడల్ హౌస్ లలో బేస్మెంట్ లెవెల్ లో మూడు, రూఫ్ లెవెల్లో రెండు, స్లాబ్ లెవెల్ లో ఆరు ఇండ్లు ఉన్నాయి. ఈ సందర్భంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశాన్ని కరీంనగర్ లో గురువారం నిర్వహించగా, జిల్లా ఇంచార్జ్ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు హాజరై ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల జారీలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపేలా విశిష్ట సేవలు అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను, జిల్లా అధికారులను ప్రత్యేకంగా అభినందించారు.

## ముస్తాబాద్ లో ప్రధానమంత్రి మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

*ముస్తాబాద్,ప్రభాతవార్త:*



రైతాంగానికి వెన్నెముకగా నిలిచే జవాన్ కిసాన్‌లను మెప్పించే నాయకుడిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మండల నాయకులు కొనియాడారు. మోదీ సర్కార్ ఇటీవల 14 రకాల ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)ని పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ, బీజేపీ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ముస్తాబాద్!! మండల కేంద్రంలో సామి వివేకానంద చౌరస్తా వద్ద ప్రధానమంత్రి మోదీకి పాలాభిషేకం చేశారు. వరి వాణిజ్య పంటలకు మద్దతు ధరలను పెంచడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచేందుకు మోదీ ప్రభుత్వం తీసుకున్న చర్యలను నాయకులు ప్రశంసించారు. ఈ నిర్ణయం రైతుల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని, దేశ వ్యవసాయ రంగానికి బలాన్ని చేకూరుస్తుందని బీజేపీ నేతలు హర్షం వ్యక్తం చేశారు

## వ్యవసాయ అదునాతన పద్ధతుల విశ్లేషణకు వెళ్లిన

*వీర్నపల్లి ప్రభాత వార్త:*



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు వ్యవసాయ అదునాతన పద్ధతులను పంటలకు సేంద్రియా ఎరువుల వాడకం పంటల దిగుబడి,గిడ్డంగులు, మార్కెట్ యార్డులు క్షేత్రస్థాయిలో పంటల మార్పిడి పశుసంపద కోళ్ళ, చేపల పెంపకం తక్కువ నీటితో పంటలు పండించే అదునాతన యాజమాన్య పద్ధతులను పంటల దిగుబడి మొదలైన అంశాలను విశ్లేషంచడానికి వీర్నపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వివిధ రాష్ట్రాల్లో పర్యవేక్షణ చేయడనికి వెళ్లడం జరిగింది ఈ సందర్భంగా గురువారం రోజు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లాలో గల మార్కెట్ యార్డ్ ను సందర్శించి మార్కెట్ యార్డ్ స్పెషల్ గ్రేడ్ సెక్రటరీ చంద్రిక, గ్రేడ్ టు సెక్రటరీ సుబ్రహ్మణ్యం ను కలసి మార్కెట్ యార్డ్, మిర్చి కోల్డ్ స్టోరేజ్ లో పంటలను కాపాడుకొనే పద్ధతులను,రైతులు పండించిన పంటల మార్కెటింగ్ లకు సంబందించిన విషయాలను అడిగి తెలుసుకోవడం జరిగిందాని అన్నారు కార్యక్రమంలో వీర్నపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్,వైస్ చైర్మన్ లెంకల లక్ష్మన్,మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్,కమిటీ డైరెక్టర్లు కో అప్షన్ మెంబర్ ఉన్నారు

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

*వీర్నపల్లి ప్రభాత వార్త:*

దేశ ప్రధాని నరేంద్ర మోదీ దేశంలోని రైతుల శ్రేయస్సు కోరి రైతులు పండించే వరి పంటతో పాటు 14 రకాల వాణిజ్య పంటలకు మద్దతు ధర పెంచినందుకు వీర్నపల్లి బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం రోజు మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు, బోద వెంకటేష్,బానోత్ శ్రీనివాస్ నాయక్, దర్శిసింగ్ మామిండ్ల మోహన్, చాట్ల దేవరాజ్, మామిండ్ల మల్లయ్య, అజయ్, బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు,పాల్గొన్నారు



# సిరిసిల్ల వార్త



## లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల పనులను త్వరగా ప్రారంభించాలి

*వీర్నపల్లి ప్రభాత వార్త:*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని సొంత ఇల్లు లేని ప్రతి ఒక్కరి సొంతింటి కల సాకారం అయ్యేవిదంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ద్వారా నెరవేర్చడం జరుగుతుందని ఇందులో భాగంగానే వీర్నపల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేయాలని ముస్తాబాద్ మండల మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీర్నపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూక్య సంతోష్ నాయక్ గురువారం రోజు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పిలుపునిచ్చారు ఈ మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రారంభం అవుతున్నాయని ఇంకా ప్రారంభం కానీ ఇండ్ల నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలని అన్నారు కానీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కే కే మహేందర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు ఎల్ వన్ ఎల్ టు ఎల్ త్రీ ఎందులో ఉన్న ఖాళీ స్థలం ఉండి ఇంటి నిర్మాణానికి సిద్ధపడితే వారికి వెంటనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందాని ఇందుకోసం ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ ద్వారా అనుమతి కోసం లేక పంపించడం జరిగిందన్నారు వర్షాకాలం దృశ్య ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం చేయాలన్నారు ఎక్కడ ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ఇబ్బంది ఏర్పడిన సంబంధిత అధికారులను లేదా ఇందిరమ్మ కమిటీ సభ్యులను సంప్రదించి ఇసుకకు ఎలాంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులకు ప్రభుత్వం సదుపాయం కల్పిస్తుందని కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలో ఇల్లు లేని ప్రతి ఒక్కరు తమ సొంతింటి కాలను సాకారం చేసుకోవాలని పత్రిక ప్రకటనలో భూక్య సంతోష్ నాయక్ తెలియజేశారు

## జాతరకు ముస్తాబైన మడేలేశ్వర స్వామి ఆలయం

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



మండలములోని వల్లంపట్ల గ్రామములో నూతనంగా నిర్మించిన మడేలేశ్వర స్వామి ఆలయం జాతరకు ముస్తాబైంది. రజకుల కుల దైవం మడేలేశ్వర స్వామి జాతర నాలుగు రోజులుగా సాగుతుందని ఆలయ కమిటీ గురువారం పేర్కొంది.ఈ నెల 31 నుండి వచ్చే నెల 3తేదీ వరకు ఆలయ ప్రాంగణములో ఆయా కార్యక్రమాలు వేద పండితులచే విగ్రహా ప్రతిష్టాపనతో పాటు జాతర నిర్వహించ బడుతుందని రజక సహకార సంఘం పేర్కొంది.కావున విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆయా గ్రామాల కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు.

## యువత సన్మార్గములో నడవాలి

*ఇల్లంతకుంట, ప్రభాతవార్త*



గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న యువకులు మంచి మార్గములో నడవాలని స్థానిక ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్ పేరొక్న్నారు. మండలములోని కందికట ్కారు గ్రామములో గురువారం గ్రామస్తులకు కమ్యూనిటీ పోలీస్ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.అవగాహన సదస్సును ఉద్దేశించి ఎస్సై మాట్లాడుతూ యువత చెడు మార్గంలో వెళ్లకుండా అందరికి ఆదర్శంగా ఉండాలని సూచించారు.గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాలు కి దూరంగా ఉండాలని కోరారు.మత్తు పదార్థాల వల్ల భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు.యువకులు సేవా భావాలు కలిగి గ్రామానికి ఎంతో కొంత సేవ చేయాలని సూచించారు.ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.ప్రజలకు ఏదైనా అత్యవసర పరిస్థితులలో సమస్య ఎదురైతే డయల్ 100 ఉపయోగించుకోవాలన్నారు. పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలిపారు.మహిళలు మరియు చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాత్యాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బందితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

## ఉపాధ్యాయుల, విద్యా రంగ సంక్షేమానికి టిపిటిఎఫ్ నిరంతర కృషి
## ప్రతి సంవత్సరం వేసవిలో బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి
## రాజ్యాంగ విలువలను పరి రక్షించాలి
## టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు దుమాల రమానాథ్ రెడ్డి

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త**

ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు దుమాల రమానాథ్ రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక జడ్ పి హెచ్ సి గీతానగర్ ఉన్నత పాఠశాల లో పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో టి.పి.టి.ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దుమాల రమానాథ్ రెడ్డి మాట్లాడుతూ టి పి టి ఎఫ్ ఉపాధ్యాయ, విద్యా రంగ సంక్షేమానికి కట్టుబడి ఉందని దాని కొరకు నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. సామాజిక, ఆర్థిక,రాజకీయ దృక్కోణంలో సమస్యలను విశ్లేషించి పరిష్కారం కొరకు నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వ విద్యను, పాఠశాలలను కాపాడుకోవడానికి ఫెడరేషన్ కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు...ఉపాధ్యాయ, ఉద్యోగుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారినప్పుడు విద్యా విధానాలు మారడం నూతనంగా పాఠశాలలను ఏర్పాటు చేయడం తద్వారా ఉన్నటువంటి ప్రభుత్వ పంచాయతీరాజ్ పాఠశాలలు సంక్షోభంలోకి నెట్టివేయబడ్డాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు ప్రస్తుత పరిస్థితులలో విద్యారంగం సంక్షోభంలో ఉందని ప్రపంచవ్యాప్తంగా కోవిడ్ తదనంతరం విద్యా ప్రమాణాలు పూర్తిగా పడిపోయాయని విద్యా ప్రమాణాల పెంపుదలకు ఫెడరేషన్ ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. నిత్య జీవితానికి తరగతి గదినీ జోడించి ప్రయోగాత్మకంగా విద్యను అందించాలని వారు పిలుపునిచ్చారు. విద్యార్థులలో శాస్త్రీయ, లౌకిక దృక్పథాన్ని పెంపొందించాలని సూచించారు. ...2008 డీఎస్సీ ఉపాధ్యాయులకు జీతం 4 నెలలైనా ఇవ్వలేదని వెంటనే చెల్లించాలన్నారు, .....సమగ్ర సర్వే చేసిన ఉపాధ్యాయులకు గౌరవ వేతనం ఇంతవరకు రాలేదని వారికి వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా సెలవులలో సర్వే చేసిన కాలానికి సరిపడ సి సి ఎల్ లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు..ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి విక్కుర్తి అంజయ్య గారు మాట్లాడుతూ టి పి టి ఎఫ్ గత 40 సంవత్సరాలుగా విద్యారంగలో సామాజికంగా ఉన్నటువంటి రుగ్మతలను రూపుమాపడానికి నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. పదవి విరమణ పొందిన ఉద్యోగుల ఆర్థిక బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు...మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పెండింగ్ లో ఉన్న 5 విడతల కరువు భత్యాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ సత్తు రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు పురం వాసుదేవరావు, మందాడి శ్రీనివాస్ రెడ్డి , నూగురి దేవేందర్ , కెవి రజినీరాణి , జిల్లా కార్యదర్శిలు తాళ్లపల్లి శ్రీధర్ మైలారం తిరుపతి చకినాల రామచంద్రం ఎల్లారెడ్డిపేట అధ్యక్షులు కదిరె శ్రీనివాస్ వేములవాడ అధ్యక్షులు బొజ్జ కృష్ణ తంగళ్ళపల్లి అధ్యక్షులు బండి ఉపేందర్ కోనరావుపేట అధ్యక్షులు కుమార్ ఇల్లంతకుంట ప్రధాన కార్యదర్శి లౌడ్య శ్రీనివాస్ వీర్నపల్లి అధ్యక్షులు పొన్నం శ్రీనివాస్ సిరిసిల్ల ప్రధాన కార్యదర్శి వేణుగోపాలరావు తంగళ్ళపల్లి ప్రధాన కార్యదర్శి మధుసూదన్ వీరినపల్లి ప్రధాన కార్యదర్శి సుల్తాన్ శ్రీనివాస్ ఎల్లారెడ్డిపేట ప్రధాన కార్యదర్శి సతీష్ జిల్లా బాధ్యులు రాంప్రసాద్ భూమేష్ రమేష్ రవిబాబులు పాల్గొన్నారు.




## రాష్ట్ర చేనేత కార్మిక సంఘం అధ్యక్షునిగా.. సర్వేశం..

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి చెందిన పెండం సర్వేశం గురువారం హైద్రాబాద్‌లో జరిగిన తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సమావేశంలో సర్వేశంను 33జిల్లాల చేనేత కార్మికులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సర్వేశం జమ్మికుంటలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చేనేత పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టడాతుందని, ఈ వృత్తిని నమ్ముకుని పనిచేసే కార్మికులు పనులు లేక ఆర్థిక ఇబ్బందులతో, అనేక సమస్యలతో వారి జీవితాలు సతమతమవుతున్నాయని సర్వేశం అవేదన వ్యక్తం చేసారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేత కార్మికుల సమస్యలను చిన్న చూపుగా చూడకుండా ప్రభుత్వాలు వారిపై దృష్టి సారించి, నూతన పథకాలను అన్వేషించి, వారి ఉపాధి మార్గాలను బలోపేతం చేయాలని సర్వేశం డిమాండ్ చేసారు. కేంద్ర ప్రభుత్వం జిఎస్టి పెట్టడం వల్ల చేనేత పరిశ్రమ తీవ్రంగా దెబ్బతీసిందని, ఇప్పటికైన మానవీయ కోణంలో సమలోచనలు చేసి, నేత పరిశ్రమపై జిఎస్టి తొలగించాలని గతంలో రద్దు చేసిన చేనేత పథకాలను తిరిగి పున: రుద్దరించాలని రాష్ట్ర అధ్యక్షుడు సర్వేశం డిమాండ్ చేసారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాధారణ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు జరపాలని, సహకార సంఘాల ఋణాలతో సహా నేతలన్నలకు అన్ని రకాల



ఋణాలను మాఫీ చేయాలని సహకార సంఘాలకు టెస్కోకు ఎన్నికలు నిర్వహించాలని సర్వేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో చేనేత పరిశ్రమకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి, నేత కార్మికులకు చేతినిండ పనులు కల్గించి, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు లభించేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. చేనేత కార్మికులకు సొంత ఇళ్లు నిర్మించుకోవడానికి 6లక్షలు ఇవ్వాలని కార్మికులకు ప్రతినెల 5వేల పెన్షన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు. చేనేతరంగ సమస్యల పరిష్కారానికి రానున్న కాలంలో కార్మికులను చైతన్య పర్చి న్యాయం జరిగేలా ఉద్యమాలు చేస్తానని రాష్ట్ర అధ్యక్షుడు సర్వేశం వెల్లడించారు. తన ఎన్నికకు సహకరించిన సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తాటిపాముల వెంకటరాములు, ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మినర్సయ్యలకు సర్వేశం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేకరలు సమావేశంలో నేత కార్మిక సంఘం నాయకులు జమ్మికుంట మండల చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు మాటేటి సమ్మయ్య, బొమ్మకంటి మహేంద్రచారి, ఈవి సత్యనారయణతో పాటు పలువురు పాల్గొన్నారు.

## పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలలని ఎంపిడివో కు వినతి పత్రం

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలోని మహిళలు అన్ని అర్హులు ఉన్న మాకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని జమ్మికుంట ఎంపిడివో కార్యాలయంలో గురువారం ఎంపిడివో కే. భీమేష్ కు వినతి పత్రం సమర్పించారు. గ్రామంలో ఎంతో మంది అర్హులైన నిరుపేదలు



ఉండగా ఇందిరమ్మ కమిటి సభ్యులు వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించలేదని ఎంపిడివో కు ఇచ్చిన వినతి పత్రంలో వివరించారు. కాసేపు కార్యాలయం ముందు బయట నుంచి నిరసన తెలిపారు.

**-- విడతలవారీగా అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయి...**
**-- ఎంపిడివో కే. భీమేష్...**

అర్హులందరికి ఒకేసారి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం సాధ్యం కాదని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని జమ్మికుంట ఎంపిడివో కే. భీమేష్ అన్నారు. రెండవ విడతలో మీలో ఉన్న అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చేటట్లు ఇందిరమ్మ కమిటి సభ్యులకు సిఫారసు చేస్తానని ఎంపిడివో తెలిపారు. విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని మహిళలకు సూచించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకై అధికారులు చర్యలు చేపట్టాలి

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ లో వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని కోరుతూ హుజురాబాద్ ఏసిపి వి. మాధవి, మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య కు గురువారం బిసి ఆజాది ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చిలుకామారి శ్రీనివాస్ వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి, జమ్మికుంట కు వెళ్లే మార్గం, బస్సు డిపో, సైదాపూర్ క్రాస్, పరకాల క్రాస్ వద్ద స్పీడ్ బ్రేకర్స్ ను ఏర్పాటు చేస్తే చాలా వరకు ప్రమాదాలని నివారణ చేయవచ్చని, సిసి కెమెరా లను అమర్చాలని కోరారు. బస్టాండ్ ప్రాంగణం మొదట్లో ఆటోలు, టూ వీలర్ వెహికిల్స్ ఉండడంతో బస్సులు వెళ్లడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో ఆ ప్రాంతం అంతా ట్రాఫిక్ జామ్ అవుతుందని, ఆ సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని, భవిష్యత్తులో ఎలాంటి రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు చర్యలు తీసుకోని ప్రజల ప్రాణాలను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ సంఘం సత్యనారాయణ, బిసి రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, తాడూరి మల్లేష్, రామచంద్రం, పంజాల వెంకటేశ్వర్లు, ఇస్మాయినా, నడిగోటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ ఆకాష్ లో నీట్, ఐఐటీ న్యూ బ్యాచ్ గోడ పత్రిక ఆవిష్కరణ

*కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త :*

కరీంనగర్ జిల్లాలో ఎంతో మంది విద్యార్థులకు మెడిసిన్, ఐఐటీ సీట్లను సాధించుటలో చక్కని లాంగ్, షార్ట్ టర్మ్ కోచింగ్ ఇప్పిస్తూ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ను అందిస్తున్న కరీంనగర్ ఆకాష్ ఇన్స్టిట్యూట్లో నీట్, ఐఐటీ నూతన బ్యాచ్ ప్రారంభించిన సందర్భంగా గురువారం రోజున ఏఐ కాన్సెప్ట్ కుండలి గోడ ప్రతిని ధీరజ్ కుమార్ మిశ్ర (చీఫ్ అకాడమిక్ అండ్ బిజినెస్ హెడ్) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకాష్ ఇన్స్టిట్యూట్ కరీంనగర్ లో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థుల కోసం ప్రత్యేక నీట్, ఐఐటి కోచింగ్ తీసుకొనే విద్యార్థులకు ఏఐ కాన్సెప్ట్ కుండలి ద్వారా విద్యార్థులకు అర్థం చేసుకోవడానికి నూతనంగా ఈ విధానాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందనీ తెలిపారు. నీట్ చదవాలి అనుకునే వారు ఆకాష్ కరీంనగర్ బ్రాంచ్ లో సంప్రదించాలని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకాష్ విద్య సంస్థల ప్రతినిధులు అమీత్ కుమార్ (తెలంగాణ స్టేట్ హెడ్), భరత్ కుమార్ (తెలంగాణ బిజినెస్ గ్రోత్ హెడ్), ఈ రవి కిరణ్ (ఏఎస్ హెచ్), పెద్ది నిరంజన్(బ్రాంచ్ మేనేజర్ కరీంనగర్), సుమన్ గౌడ్ అసిస్టెంట్ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు. గత సంవత్సరం ఆకాష్ ఇన్స్టిట్యూట్ కరీంనగర్ నుండి మెడిసిన్ లో 68 సీట్లు, ఐఐటీ 06 సీట్లు సాధించినట్లు వారు తెలిపారు. ఇంటర్మీడియేట్ పూర్తి చేసిన విద్యార్థులు వెంటనే నీట్, ఐఐటీ లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకోదలిచిన వారు బ్రాంచ్ లో నేరుగా సంప్రదించాలని వారు కోరుతున్నారు.




# మిషన్ శక్తి కేంద్ర బృందం సందర్శన

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని మిషన్ శక్తి కేంద్ర బృందం గురువారం జిల్లాలో పర్యటించింది. జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ పరిధిలోని పలు విభాగాల కార్యాలయాలను సందర్శించింది. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ శక్తి పథకం అమలు విధానాన్ని పరిశీలించేందుకు ఈ బృందం కరీంనగర్ జిల్లాకు వచ్చింది. మిషన్ శక్తి పథకంలో భాగంగా జిల్లాలో ఏర్పాటు చేసిన మహిళా సాధికారత కేంద్రం, సఖి వన్ స్టాప్ సెంటర్, శక్తి సదన్, సఖి నివాస్ విభాగాలను బృందం సభ్యులు, ఎన్.ఐ.సి సంయుక్త సంచాలకులు ఇహ జైన్, యంగ్ ప్రొఫెషనల్ రాహుల్ రానా, అంతరిక్ష భరద్వాజ్, మిషన్ శక్తి రాష్ట్ర విభాగం ఇన్చార్జి బ్లెస్సి సందర్శించారు. మిషన్ శక్తి పథకంలో భాగంగా జిల్లాల అమలవుతున్న పలు కార్యక్రమాల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు కేంద్ర బృందానికి వివరించారు. ఆయా విభాగాల్లో వివిధ రకాల సేవలు అందుకున్న వారి వివరాలను సభ్యులు పరిశీలించారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో కేంద్ర బృందం సభ్యులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బృందం సభ్యులు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో మిషన్ శక్తి అమలు తీరు ఆదర్శనీయమన్నారు. అధికారులు, సిబ్బందిని అభినందించారు. మిషన్ శక్తి పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కార్యక్రమాలను రానున్న రోజుల్లో మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలు తమ దృష్టికి తీసుకురావచ్చని, సలహాలు సూచనలు ఇవ్వవచ్చని తెలిపారు. అనంతరం మిషన్ శక్తి కార్యక్రమాలకు సంబంధించిన డాష్ బోర్డును, ప్రగతిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, సి.డబ్ల్యూ.సి చైర్పర్సన్ ధనలక్ష్మి ꠲, మహిళా సాధికారిక కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ శ్రీలత, సఖి అడ్మిన్ లక్ష్మి ꠲, శక్తి సదన్ సూపరింటెండెంట్ రమాదేవి, డిసిపిఓ పర్వీన్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, పద్మపాని ఎన్జీవో నిర్వాహకుడు సత్యనారాయణ రెడ్డి, ప్రకృతి ఎన్జీవో నిర్వాహకులు జయశ్రీ, వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.



# మాకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించండి మహా ప్రభో

*చిగురుమామిడి, ప్రభాత వార్త :*

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన గల్ఫ్ వలస బాధితుడు, వికలాంగుడు, వ్యవసాయ భూమి లేని కక్కెర్ల అశోక్ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని గురువారం రోజున ప్రభాత వార్త తో ఆరోపిస్తున్నాడు. మొదటి జాబితాలో తమ పేరు వస్తుందని ఎంతో ఆశ పడిన మాకు అన్యాయం జరిగిందని, వర్షం కురిస్తే ఇల్లంతా ఉరుస్తుందని, ఇంటిపైన తాటి పత్రీ కప్పుకొని బిక్కు బిక్కు మంటూ గడుపుతున్నామని అంటున్నాడు. తనకు ఎటువంటి వ్యవసాయ భూమి లేదని, కుటుంబ ఆహార భద్రత కార్డు కలిగి ఉన్నామని, ఇంటి ముందు కూరగాయలు అమ్ముకొని జీవిస్తున్నామని అయినప్పటికీ ఇందిరమ్మ ఇళ్ళ జాబితాలో పేరు రాలేదని బాధను వ్యక్తం చేస్తున్నాడు. ఇప్పటికే సుందరగిరి గ్రామ ఇందిరమ్మ ఇళ్ళ జాబితాలో స్వంత ఇల్లు ఉండి, ఎకరాల వ్యవసాయ భూమి కలిగి ఉన్న వారి పేర్లు ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేర్లు రావడం పై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి విషయం పై ప్రముఖ మాజీ ప్రజా ప్రతినిధులు సైతం ఎంపీడీఓ గారికి గోప్యంగా ఫిర్యాదు కూడా చేసినట్లు సమాచారం. ప్రభుత్వం పేద వారికి ఇవ్వవలసిన ఇందిరమ్మ ఇండ్లు కొంత మంది ప్రముఖ పార్టీ నేతలు వారికి అనుకూలంగా ఉన్న వారికే ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినట్లు, వచ్చినట్లు మండలం కోడై కూస్తుందనేది నగ్న సత్యం.



# ఆరుగాలం శ్రమించి రైతులు పండించిన పంటలను కొంటారో.. కొనరో....??

**-- ధాన్యం కొనుగోళ్లపై సర్కారు నిర్లక్ష్యం**

**-- పట్టించుకోని అధికార యంత్రాంగం**

**-- ధాన్యం కొనకపోతే రైతుల పక్షాన ఆందోళన బాటే**

**-- మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్**

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*

ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నదని చొప్పదండి మాజీ శాసన శాసన సభ్యుడు సుంకె రవిశంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరుగాలం శ్రమించి రైతులు పండించిన పంటలను కొంటారో.. కొనరో....? సూటిగా చెప్పాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పంటను అమ్మడానికి రైతులు నెల రోజులుగా కండ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నా, ఈ ఇందిరమ్మ రాజ్యానికి ఇసుమంత కనికరం కూడా లేదని మండిపడ్డారు. బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలసి గురువారం ధాన్యం కొనుగోలు సెంటర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రోడ్లపై ఎక్కడ చూసినా ధాన్యం రాసులే కనిపిస్తున్నాయని, ఏ రైతును కదిపినా కన్నీటి గాథలే వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. రోడ్లు, కల్లాల్లో ధాన్యం ఎండకు ఎండుతూ తూకం తగ్గుతున్నదని, అకాల వర్షాలకు తడిసి ముద్దవుతున్నదని తెలిపారు. రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి అన్నదాత శ్రమ ఆవిరవుతున్నదని పేర్కొన్నారు. చొప్పదండి నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు ఎక్కువగా వరి పంట పండించారని, ధాన్యం కొనే దిక్కు లేక దైన్య స్థితిలో ఉన్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తం, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని సుంకె రవిశంకర్ విమర్శించారు. అటు ఐకెపి, ఇటు సొసైటీలు కేంద్రాలు తెరిచి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు చెబుతున్నప్పటికి, కల్లాలపై ధాన్యం రాసులు మాత్రం అలాగే ఉన్నాయని పేర్కొన్నారు. ధాన్యం కొనేందుకు అనేక కొర్రీలు పెడుతూ, రైతులను అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం అమ్ముడుపోక రైతులు నానా అవస్థలు పడుతున్నా అధికార యంత్రాంగం పట్టించుకోకుండా మీనమేషాలు లెక్కిస్తున్నదని ధ్వజమెత్తారు. క్షేత్రస్థాయిలో దయనీయ పరిస్థితి నెలకొన్నదని, పంటల కొనుగోలుపై సర్కారు మాటలు నీటిమూటలేనని అర్థమవుతున్నదని సుంకె రవిశంకర్ విమర్శించారు. చివరి గింజ వరకు కొంటామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అదే అరిగిపోయిన రికార్డును పదేపదే వినిపిస్తున్నా, ఎక్కడా కొంటున్న దాఖలాలు లేవని తెలిపారు. గన్నీ సంచులు, కాంటాలు, లారీలు కనిపించడం లేదని పేర్కొన్నారు. మద్దతు ధర ధాన్యం కొనుగోళ్లు చేపట్టకపోతే, రైతాంగం ఆందోళన బాట పట్టక తప్పదని స్పష్టం చేశారు. అన్నదాతల ఆగ్రహాన్ని ప్రభుత్వం చవి చూడక తప్పదని ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## కరీంనగర్ వార్త

# శ్రీచైతన్య అధ్యాపకుడికి డాక్టరేట్

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

నగరంలోని శ్రీచైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్ కళాశాలలో ఇంజనీరింగ్ (ఈఈఈ) విభాగంలో అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్న పి.బాలకిషన్ కు, గైడ్ డాక్టర్ చిదంబరం పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు అన్నామలై విశ్వవిద్యాలయం డాక్టరేట్ పట్టాను ప్రధానం చేసిందని కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి ఒక ప్రకటనలో గురువారం తెలిపారు."అప్లికేషన్ ఆఫ్ నోవెల్ కంట్రోల్ టెక్నిక్ ఫర్ రెన్యూయబుల్ ఎనర్జీ సిస్టమ్స్ ఇన్ స్మార్ట్ గ్రిడ్" అనే అంశం పైన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ పట్టాను పొందారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ రమేష్ రెడ్డి ప్రత్యేకంగా ఆయనను అభినందించారు. కళాశాల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ ఏ ప్రసాద్ రాజు, ఇతర విభాగాధిపతులు, పాలనాధికారి, అధ్యాపక బృందం, బాలకిషన్ కు అభినందనలు తెలిపారు.



# ఋతు పరిశుభ్రతపై మహిళలకు అవగాహన

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట మున్సిపాలిటి పరిధిలోని మోత్కులగూడెం లో అంతర్జాతీయ ఋతుస్రావ పరిశుభ్రత దినోత్సవం, యోగ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా యోగ పై, ఋతు పరిశుభ్రతపై కిషోర బాలికలకు, మహిళలకు డాక్టర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ మహిళలు ఋతుస్రావ సమయంలో సరైన పౌష్టికాహారం తీసుకోవాలని కిషోర బాలికలకు, మహిళలకు సూచించారు. ఋతుస్రావ సమయంలో మహిళలు కనీసం రోజుకు నాలుగైదు గంటలకొకసారి సానిటరీ ప్యాడ్స్ మార్చుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. బెల్లం, ఆకుకూరలు, ఖర్జురం, పాలు, పండ్లు, పెరుగు, గుడ్లు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఈ అంతర్జాతీయ ఋతుస్రావ ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో 5 రోజుల పాటు కిషోర బాలికలకు, మహిళలకు అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో అన్ని గ్రామాలలో అవగహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్యారాణి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్ అరుణ, ఏఎన్ఎం సరళ, టిబి కోఆర్డినేటర్ తిరుపతి, సరిత, శైలజ, ఆశా కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# రాములోరి సాక్షిగా.. తన్నుకున్న కాంగ్రెస్ తమ్ముళ్లు..

### ఆలస్యంగా వెలుగులోకి..
### పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

ప్రజాస్వామ్యం అంటేనే.. పౌరునికి ప్రాథమిక హక్కులతో పాటు విధులు ఉంటాయి. దేశంలో ఎన్నో జాతీయ, ప్రాంతీయ పార్టీలు ఉన్నప్పటికి 150 సంవత్సరాలపై చిలుకు చరిత్ర కల్గిన కాంగ్రెస్ పార్టీలో ఆ స్వేచ్ఛ, ఆ ప్రజాస్వామ్యం, రెక్కలు విప్పిన పక్షిలా ఉంటుంది. ఇక్కడ అక్షరాల అపర అయోధ్య ఇల్లందకుంట సీతరామచంద్రస్వామి రాములోరి సాక్షిగా కాంగ్రెస్ పార్టీ తమ్ముళ్లు బుధవారం జరుపుకున్న సమావేశంలో మండలంలోని రెండు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నేతల మధ్యన పెరిగిన మాట మాట చివరికి గాలి వానలా మారి, కాంగ్రెస్ పార్టీ మండల నేతలు, గ్రామాల నేతలు రోడ్డుపై తన్నుకున్న సంఘటన దృశ్యాలు సోషల్ మీడియాలో వీరవిహారం చేస్తున్నాయి. ఈ సంఘటనపై ప్రభాతవార్త సేకరించిన వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం ఇల్లందకుంట మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నేతలు బుధవారం ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరుపుకున్నారు. ఈ సమావేశంలో బోగంపాడు, మల్లన్నపల్లి గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ నేతల మధ్య ముందొచ్చిన చెవుల కంటే.. వెనుకొచ్చిన కొమ్ములు వాడి.. అన్నట్లుగా ఇరువర్గాల మధ్య మాట మాట పెరిగినట్లు ప్రత్యేక్ష సాక్షులు చెబుతున్నారు. అంతకుముందే ఇద్దరు కాంగ్రెస్ నేతల మధ్య సోషల్ మీడియా వాట్సాప్ గ్రూప్‌లలో మొదలైన చర్చ ప్రత్యేక్ష దాడులకు దారితీసిందని పలువురు నేతలు తెలిపారు. ఇరువర్గాలు రోడ్డున పడి నువ్వేంత.. అంటే నువ్వేంత.. అని మేసేజ్‌లు చేసుకోవడంతో పాటు దమ్ముంటే ఫలానా చోటుకు రావాలంటూ ఒకరిపై మరోకరు సవాల్‌కు.. ప్రతి సవాల్ విసురుకుని మండల కేంద్రానికి చేరుకుని, ప్రత్యేక్ష దాడులకు ఒకరిపై ఒకరు పాలుపడడం, చేతికి దొరికిన కర్ర, బండరాళ్లతో కొట్టుకునేంత వరకు వెళ్లింది. ఇరువర్గాల మధ్యన కొంతసేపు దుర్భాషలాడుకుంటూ, ఒకరిని మరోకరు దూషించుకుంటూ పిడిగుద్దులు గుద్దుకున్న సంఘటన హుజురాబాద్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను విస్మయానికి గురిచేసింది. మండల కేంద్రానికి చేరుకున్న రెండు గ్రామాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఒక హోటల్ సమీపంలో జరిగిన దాడి సంఘటనను చూసి దారినపోయే కొంత మంది ఇరువర్గాలను సముదాయించి, గొడవ సద్దుమనిగేలా చేసినట్లు తెలిసింది. కాంగ్రెస్ పార్టీ నేతలు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న సంఘటన క్షణాల మీద హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌లకు సమాచారం అందినట్లు తెలుస్తుంది. ఇరువర్గాలకు చెందిన ఈ కార్యకర్తలు కొట్టుకున్నట్లు నియోజకవర్గంలో చర్చ జరుగుతుంది. జరిగిన సంఘటనపై మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్‌ను మీడియా మిత్రులు వివరణ కోరగా.. వారు తన్నుకున్న విషయానికి కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని, వారిద్దరు వ్యక్తిగతంగా కొట్టుకున్నారని, కాంగ్రెస్ పార్టీకి సంబంధంలేదని, కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి వర్గవిబేదాలు లేవని పెద్దికుమార్ స్పష్టం చేసారు.

**పోలీస్ స్టేషన్‌లో ఇరువర్గాల ఫిర్యాదు.. కేసులు నమోదు..**

ఇల్లందకుంట మండల కేంద్రంలో రెండు గ్రామాల కాంగ్రెస్ నేతల మధ్య జరిగిన ముష్టి యుద్ద సంఘటనపై మండలంలోని మల్లన్నపల్లి గ్రామానికి చెందిన పసునూటి అన్వేష్ అనే యువకుడు ఇల్లందకుంట పోలీస్ స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేసారు. తాను గత 6సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ, మండల ఎన్ఎస్‌యూఐ అధ్యక్షునిగా పనిచేసానని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక, ప్రతిపక్ష పార్టీ అయిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం కారణంగా ఎన్నో ఏళ్లుగా తామంతా కాంగ్రెస్ పార్టీకి నిస్వార్థంతంగా సేవ చేస్తూ, పార్టీ జెండాను మోసుకువస్తున్న.. తనలాంటి కార్యకర్తలకు అన్యాయం



జరుగుతుందని అన్వేష్ అవేదన వ్యక్తం చేసారు. తన వ్యక్తిగత అభిప్రాయాన్ని వాట్సాప్ గ్రూప్‌లో మేసేజ్ చేయగా, బోగంపాడు గ్రామానికి చెందిన సామాల రాజిరెడ్డిలతో పాటు మరికొందరు తనకు ఫోన్ చేసి, తనను బండ బూతులు తిట్టారని, ఇల్లందకుంట మండల కేంద్రానికి రప్పించే విధంగా ప్లాన్ చేసి, తనపై దాడి చేసారని, ముగ్గురు వ్యక్తులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసానని అన్వేష్ మీడియాకు తెలిపారు. అన్వేష్‌పై సామాల రాజిరెడ్డి సైతం అన్వేష్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఇరు వర్గాల ఫిర్యాదు సేకరించిన ఎస్సై దీపక్ కుమార్ ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఈనెల 31 న పిల్లలకు స్వర్ణామృత ప్రాసన గుళికల పంపిణీ

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ పట్టణంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఈనెల 31వ తేదీ శనివారం వికాస తరంగిణి ఆధ్వర్యంలో పిల్లలకు స్వర్ణామృత ప్రాసన గుళికల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వికాస తరంగిణి కమిటి ప్రకటించింది. స్వర్ణామృత ప్రాసన గుళికలు ఉదయం 10 గంటల లోపు ఆరు నెలల పిల్లల నుండి 16 సంవత్సరాల పిల్లలకి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ఆయుర్వేదిక గుళికలతో పిల్లల మానసిక సామర్థ్యాలు, జీర్ణ శక్తిని మెరుగుపరుస్తుందని, రోగనిరోధక శక్తిని పెంచుతుందని వారన్నారు. ఈ కార్యక్రంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరాచార్యులు, వికాస తరంగిణి సభ్యులు యతిపతి అరుణ్ కుమార్, డా. దివిటి అంజనీ దేవి, శ్రీనివాస్, శ్రీవాణి, నిరంజన్, శ్రావణ్, కుమారస్వామి, చల్లూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు .



## నూతన తహసిల్దార్ కు సన్మానం

**గూడూరు, మే 29, ప్రభాతవార్త**

గూడూరు తహసిల్దార్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నిమ్మతోట నాగభవానిని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో ప్రభుత్వ పథకాల సక్రమ అమలుకు, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి రసూల్, టౌన్ అధ్యక్షుడు రాసమల్ల యాకయ్యతో పాటు తంగళ్ళపల్లి సునీల్, పేరాల సురేందర్, చాంద్ పాషా, నాగేల్లి వీరస్వామి, తంగళ్ళపల్లి కృష్ణ. పాల్గొన్నారు.


## రజతోత్సవ సభకు తరలిరండి

**గూడూరు,మే29,ప్రభాతవార్త:**

ఈ నెల 31న హైద్రాబాద్‌లో ఘనంగా నిర్వహించనున్న తెలంగాణ జర్నలిస్టు ఫోరం రజతోత్సవ సభకు జర్నలిస్టుందరు పెద్దఎత్తున తరలిరావాలని సంఘం జిల్లా కోకన్వీనర్ గాడిపెల్లి శేఖర్ కోరారు. ఈ మేరకు గురువారం మండలకేంద్రంలో టియుడబ్ల్యూజే హెచ్ 143 ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రజతోత్సవ సభ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో వీరస్వామి, జర్నలిస్టులు ఎస్.కే యాకుబ్, కమటం సంతోష్, గడ్డల శ్రీనివాస్, మహేందర్, సంతోష్, రాజకుమార్, శ్రీను పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## నిర్విరామంగా కొనసాగుతున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

బోయినిపల్లి మండలంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రైతు ముగింట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యక్రమంను బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. మనువాడ గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డా. ఎం. సంపత్ కుమార్, కె. భవ్య, మండల వ్యవసాయ అధికారి కె.



ప్రణీత, మండల ఉద్యాన అధికారి లోకేష్, ఆయిల్ ఫామ్ సాగు ప్రతినిధులు ప్రేమ్ సాయి రెడ్డి, శ్రీకాంత్ లు పాల్గొని రైతులకు అధిక దిగుబడుల కొరకు చేపట్టాల్సిన ఆధునాతన వ్యవసాయ సాంకేతిక విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతులకు క్షేత్రస్థాయిలో అవసరమయ్యే ఆరు అంశాలు అనగా తక్కువ యూరియా వాడి సాగు ఖర్చును తగ్గించుకోవాలని, అవసరం మేరకు రసాయనాలను వినియోగించుకుని నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని, రశీదులను భద్రపరచుకోవడం ద్వారా కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందవచ్చని, సాగు నీటిని ఆదా చేసి భావితరాలకు నీటిని అందించాలని, పంట మార్పిడి పాటించడం ద్వారా సుస్థిర ఆదాయాన్ని పొందవచ్చని, పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని, అందరూ చెట్లను పెంచాలని అవగాహన కల్పించారు. వీటితో పాటు వరిలో వివిధ రకాల నూతన వంగడాలు, కూరగాయల సాగు, పంటల్లో చీడ పీడలు నివారణ చర్యలు వివరించారు. రైతులు తమ తమ సందేహాలు నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి రవళి, విద్యార్థులు ముకేష్, జాస్మిన్, మనువాడ గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రేపు మందకృష్ణకు ఘన స్వాగతం

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

ఈనెల 31న పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ వరంగల్ కి



వస్తున్నందున ఆయనకు స్వాగతం చెప్పడానికి భారీగా తరలిరావాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం అన్నారు. గురువారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ మాదిగల ప్రయోజనం కోసం మందకృష్ణ చేసిన త్యాగం గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు మారెపల్లి శ్రీనివాస్, కలవల మల్లయ్య, ప్రభాకర్, రాజ్ కుమార్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలు పెంచి వినియోగదారులను నిలుపుకోవాలి

-కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి,
-బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్
-కోలిండియా, సింగరేణిపై కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ కీలక సమీక్ష
-సింగరేణి భవన్ నుంచి పాల్గొన్న సంస్థ సిఅండ్ఎండి ఎన్.బలరాం

గోదావరిఖని, ప్రభాతవార్త:



రానున్న రోజుల్లో ఇంధన రంగంలో స్వయం సమృద్ధిని సాధించే విషయంలో ప్రభుత్వ బొగ్గు సంస్థలు డిమాండ్‌కు తగినట్టుగా నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేసేలా సమాయత్తపరిచేందుకు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ నడుం కట్టింది. ఇందులో భాగంగా కోలిండియా సహా సింగరేణిపై కీలక సమీక్ష సమావేశాన్ని గురువారం నిర్వహించింది. ఇందులో బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గింపు, నాణ్యత, సరఫరా తదితర అంశాల్లో ఎదురవుతున్న సవాళ్లు, వాటిపై తీసుకోవాల్సిన చర్యలపై కీలక దిశా నిర్దేశం చేసింది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అధ్యక్షతన ఢిల్లీ నుంచి జరిగిన ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్‌దేవ్‌దత్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి తరఫున సంస్థ సిఅండ్ఎండి ఎన్.బలరాం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఈ సమీక్షలో పాల్గొన్నారు. సిఅండ్ఎండి ఎన్.బల రామ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థ ప్రగతి, భవిష్యత్తు ప్రణాళికలు తదితర అంశాలపై కూలంకశంగా వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల జీతాలు, సంక్షేమ కార్యక్రమాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా బొగ్గు ఉత్పత్తి ఖర్చు గణనీయంగా తగ్గించాలన్నారు. ఇందుకోసం కార్మిక సంఘాల సహకారాన్ని తీసుకోవాలని, పని సంస్కృతి మెరుగుపరచాలని సూచించారు. అలాగే ఉత్పత్తి ఖర్చు తగ్గింపునకు సింగరేణి అధికారులు, బొగ్గు మంత్రిత్వ శాఖ నిపుణులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కమిటీ ప్రత్యక్షంగా క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతుందని, కమిటీ చేసే ఆచరణాత్మక సూచనలను వెంటనే అమలు జరిపి ఉత్పత్తి ఖర్చును తగ్గించాలని సూచించారు. వినియోగదారులు సింగరేణి సంస్థకు దూరం కాకుండా ఉండాలంటే నాణ్యతపై కూడా గట్టి దృష్టి పెట్టాలన్నారు. బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్ మాట్లాడుతూ బొగ్గు సంస్థల మనుగడకు కొత్త గనులను పెంచుకోవడం అత్యంత అవసరమని, అలాగే ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం ద్వారా వినియోగదారులకు బొగ్గు ధర అందుబాటులోకి తీసుకురావొచ్చని, దీంతో అంతిమంగా విద్యుత్ ఉత్పత్తి వ్యయం కూడా తగ్గి ప్రజలకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆయన కోల్ ఇండియా గనులతో పాటు సింగరేణి గనుల పనితీరును, సంక్షేమ కార్యక్రమాలను సమీక్షించారు. సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, ఎల్వి సూర్యనా రాయణ, కె.వెంకటేశ్వర్లు, ఈడి ఎస్‌డిఎం సుబానీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం 202526 సంవత్సరానికి వివిధ రకాల పంటలపై కనీస మద్దతు ధర పెంచడాన్ని స్వాగతిస్తూ బిజెపి పెద్దపల్లి పట్టణ, మండల అధ్యక్షులు పెంజర్ల రాకేష్, వేల్పుల రమేష్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తాలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి గురువారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో 2025 26 సంవత్సరానికి సంబంధించి ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలను (ఎంఎస్‌పి) ప్రకటించిందని, దీనిలో భాగంగా పలు ప్రధాన పంటలకు మద్దతు ధర పెంచినట్టు అధికారికంగా ప్రకటించారని, ఈ ఏడాది మద్దతు ధరల్లో కొన్ని పంటలకు గణనీయంగా పెరుగుదల ఉందని తెలిపారు. ఖరీఫ్ పంటల ఎంఎస్‌పిని ఖర్చు కంటే 50శాతం ఎక్కువ ఇవ్వాలని నిర్ణయించారని, దీంతోపాటు రైతులకు రుణాలపై వడ్డీ రాయితీ కూడా ఇవ్వనున్నారని తెలిపారు. రైతులకు వారి ఉత్పత్తులకు లాభదాయకమైన ధరలు పొందడానికి, వారి ఆదాయాన్ని పెంచడానికి ఇది సహాయపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తంగేడా రాజేశ్వరరావు, పోల్సని సంపత్ రావు, కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, ఈర్ల శంకర్, యాంసాని వేణు, రాజమహాంత, కృష్ణ, ఉప్పు కిరణ్, సబ్బు మల్లయ్య, బోలవేనా సురేందర్, ఆరిణి రాజు, గాదాసి సతీష్, సంపత్, మధు, పోగుల రాజు, బొడ్డుపల్లి అంజి, రేండ్ల వేణు, పడాల శీను, బొడ్డుపల్లి కుమార్, శివ సాయి, అంజి, హరీష్, సతీష్, బోగ గణేష్, అనిల్, సురేష్, ఉదయ్, సుమంత్, అజయ్ తదితరులున్నారు.

# సింగరేణి పాఠశాలలో సిబిఎస్ఇ సిలబస్ ప్రారంభోత్సవ ఏర్పాట్లపై సమీక్ష

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని సెక్టార్ 3 పాఠశాలలో జూన్ 12న సిబిఎస్ఇ సెలబస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై జిఎం బి.వెంకటయ్య, ఎడ్యూకేషనల్ సొసైటీ సెక్రటరీ జి.శ్రీనివాస్ ఏరియాలోని ముఖ్య అధికారులతో గురువారం సమీక్షించారు. ప్రారంభోత్సవ ఏర్పాట్లు, అడ్మిషన్స్ ప్రాసెస్, స్టాఫ్ రిక్రూట్మెంట్ సంబంధిత విషయాలపై చర్చించారు. ప్రారంభోత్సవ కార్యక్రమం సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం చేతుల మీదుగా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లు, కల్పించాల్సిన వసతులు మాట్లాడారు. కార్యక్రమానికి ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్ఓటు జిఎం ఎం.రాముడు, ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, పాఠశాల కరస్పాండెంట్, డిజిఎం (పర్సనల్), అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం ఐఈ మురళీకృష్ణ, డిజిఎం సివిల్ ధనుంజయ, హెడ్‌మాస్టర్ సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక వికలాంగుల కేంద్రంలో అన్నదానం

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



పట్టణంలోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో గోలి లక్ష్మీనారాయణ 20 వ వర్ధంతినీ పురస్కరించుకొని సతీమణి గోలి తారమ్మ కుమారుడు ట్రాఫిక్ ఏఎస్ఐ గోలి రవికుమార్ కుటుంబ సభ్యులు అన్నదాన వితరణను నిర్వహించారు. అన్ని దానాల కంటే అన్నదానం చాలా గొప్పదని ప్రతి ఒక్కరూ తమకు తోచినంతగా ఆకలితో ఉన్న వారికి అన్నదానం చేయాలని ట్రాఫిక్ ఏఎస్ఐ రవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మ వెంకటేశం, తుమ్మ అరుణ, రమేష్, సెంటర్ ఇన్చార్జ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ రికార్డులు,సానిటేషన్ పరిశీలించిన డిపిఓ

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో గురువారం రోజున జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ రికార్డులు పరిశీలించారు.అలాగే గ్రామంలో సానిటేషన్‌పై , సేగ్రిగేషన్ షెడ్‌ను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శిని వివిధ పనులపై అడగడం జరిగింది.వీరితోపాటు ఎంపీవో అనిల్ రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

పెద్దపల్లి వార్త

# ఎల్‌బినగర్ కూడలిని విస్తరించి అభివృద్ధి చేయండి

సిపిఐ ఎల్‌బినగర్ శాఖ కార్యదర్శి మార్కపురి సూర్య డిమాండ్

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్‌లోని ఎల్‌బినగర్ కూడలిని విస్తరించి అభివృద్ధి చేయాలని సిపిఐ ఎల్‌బి నగర్ శాఖ కార్యదర్శి మార్కపురి సూర్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 11, 31, 25 డివిజన్‌లను ఆనుకొని ఉన్న ఎల్‌బినగర్ కూడలి చిన్నగా ఉండడం వల్ల బైక్ ఆక్సి డెంట్‌లు కావడం, ఎదురుగా వచ్చే వాహనాలు కనబడకపోవడం వల్ల వాహనాలు స్కిడ్ అవుతు న్నాయని తెలిపారు. అంతేకాకుండా నూతనంగా నర్సింగ్ కళాశాల ఆ కూడలికి సమీపంలోనే నిర్మాణం కోసం ఏర్పాట్లు జరుగుతున్న క్రమంలో ఇటు ఓసిపి 5కి వెళ్లే కార్మికులు, నర్సింగ్ కళాశాలకు వచ్చే విద్యార్థు లతోపాటు నిత్యం ప్రజల రవాణా జరుగుతున్న క్రమంలో కనీసం 60 ఫీట్ల రోడ్డు నిర్మించి కూడలిలో సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా రాబోయేది వర్షాకాలం కాబట్టి 32వ డివిజన్ నుండి ప్రవహిస్తున్న ప్రధాన నాలాను పూర్తిగా పూడిక తీసి చాలా చోట్ల సైడ్ వాల్స్ కూలిపోవడం జరిగిందని, వాటిని నిర్మించి ఎక్కడ నాలాలో మురుగునీరు జమా కాకుండా రామగుండం నగర ఇన్‌ఛార్జి కమిషనర్ దృష్టి సారించాలని కోరారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని అనేక కూడలిలలో రోడ్లను విస్తరించడానికి ఏర్పాట్లు చేస్తున్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ 32వ డివిజన్ అభివృద్ధి మీద కొంత దృష్టి సారించాలని డిఎంఎఫ్‌టి నిధులు కానీ సింగరేణి నిధులు కానీ వెచ్చించి ఎల్‌బినగర్ కూడలిని అభివృద్ధి చేయడంతోపాటు 60 ఫీట్ల రోడ్డు నిర్మించాలని సూర్య డిమాండ్ చేశారు.

# ఐఎన్‌టియుసి రామగుండం రీజియన్ సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనిలోని జనక్ భవన్‌లో ఐఎన్‌టియుసి రామగుండం రీజియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ ముందుగా కార్మికుల సమస్యలపై చర్చించారు. అనంతరం మాట్లాడుతూ నేడు మంత్రి శ్రీధర్‌బాబు జన్మదినం సందర్భంగా వేడుకలను అన్ని గనులు, విభాగాలలో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. యూనియన్ నాయకులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యూనియన్ ఆర్జీ 1 వైస్ ప్రెసిడెంట్ కె.సదానందం, నాయకులు పాల్గొన్నారు.

# ఎక్లాస్‌పూర్‌లో ఫార్మర్ రిజిస్ట్రీ

గోదావరిఖని, ప్రభాతవార్త:

అంతర్గాం మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామంలో ఎఓ సతీష్, ఎఇఓ రమేష్ ఆధ్వర్యంలో ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల వివరాలు ఆన్‌లైన్ చేశారు. ఎఓ సతీష్ మాట్లాడుతూ ప్రతి పౌరుడికి ఆధార్ మాదిరిగా ప్రతి రైతుకు ఒక విశిష్ట సంఖ్యను కేటాయించాలని, దీన్ని రైతుకు రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ వివరాలు, ఆధార్ నెంబర్‌ను అనుసంధానం ద్వారా చేయడం జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఇది ఉపయోగ పడుతుందని, ముఖ్యంగా పిఎం కిసాన్ వచ్చే విడత లబ్ధి కొరకు ఫార్మర్ రిజిస్ట్రీలో తప్పక నమోదు చేసుకోవాలని అన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ ఐడి కొరకు రైతులు, ఆదార్, పట్టాపాస్ పుస్తకం, ఆధార్‌కు లింక్ చేయబడిన మ్యొబైల్ నెంబర్‌తో సమీప వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని కోరారు.

## ఎంఈఓను సన్మానించిన సిబ్బంది

చొప్పదండి ప్రభాతవార్త:



మండల విద్యాధికారి పి మోహన్‌ను ఎంఆర్సి సిబ్బంది ఘనంగా సన్మానించారు మండల పరిధిలోని కాట్నపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి మోహన్ ఇన్చార్జి ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించి మొదటిసారి ఎంఆర్సి భవనంకు రావడంతో సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో ఎం ఐ సి దుర్గం శ్రీనివాస్ బి శ్రీకాంత్ సి ఆర్ పి లు వీరేశం, సురేందర్, రమేష్, శ్రీనివాస్ ఐ ఈ ఆర్ పి లు పెద్ది శ్రీనివాస్, కట్టె కోలా పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి విగ్రహంతో ఊరేగింపు

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో పోచమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా గురువారం పోచమ్మ తల్లి నూతన విగ్రహంతో గ్రామంలో ప్రధాన రహదారుల వెంట డప్పు చప్పులతో మంగళ హారతులతో ఊరేగింపుగా పోచమ్మ తల్లి ఆలయానికి తీసుకువెళ్లారు ఈ సందర్భంగా డాక్టర్ కె సతీష్ మాట్లాడుతూ పోచమ్మ తల్లి నూతన విగ్ర ప్రతిష్ట కార్యక్రమం మూడు రోజులు జరుగుతుందని అందులో భాగంగా గురువారం పోచమ్మ తల్లి ఊరేగింపుతో ప్రారంభించడం జరిగిందని శుక్రవారం ఉదయం గణపతి పూజ హోమాలతో ఇతర పూజ క్రమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు నాయకులు ప్రజలందరూ పాల్గొని పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య మాజీ ఎంపిటిసిలు బోడకుంట చిన్నస్వామి బోడకుంట శంకర్ పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ కనికి రెడ్డి సూరి అనిల్ మార్క సదానందం తదితర నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీలో జిల్లా ఫస్ట్

### -జిల్లా కలెక్టర్ కు మంత్రుల అభినందనలు

సిరిసిల్ల, మే 29, ప్రభాతవార్త:

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీలో రాజన్న సిరిసిల్ల జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా అధికారులను మంత్రులు అభినందించారు. జిల్లాకు మంజూరు అయిన 7862 ఇండ్లకు గాను 7808 అలాట్మెంట్ ఆర్డర్లు లబ్దిదారులకు అందజేశారు. వేములవాడ నియోజకవర్గంలో ఫేజ్1,2 లో కలిపి 2575 ఇండ్లు, సిరిసిల్ల నియోజకవర్గంలో ఫేజ్1,2 లో కలిపి 3608 ఇండ్లు, చొప్పదండి నియోజకవర్గంలోని బోయినపల్లి మండలంలో ఫేజ్1,2 లో కలిపి 820 ఇండ్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యంతో కలిసి, మానకొండూర్ నియోజకవర్గంలోని ఇల్లంతకుంట మండలంలో ఫేజ్1లో 42 ఇండ్ల మంజూరు పత్రాలు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి కలెక్టర్ పంపిణీ చేశారు. ఫేజ్ 2లో 763 మంజూరు పత్రాలు ఇవ్వనున్నారు. ఫేజ్ 1 కింద జిల్లాలో మొత్తం 439 ఇండ్లు మంజూరు చేయగా, 135 ఇండ్లు వివిధ దశల్లో ఉన్నాయి. జిల్లాలోని 11 మండలాల్లో మొదలు పెట్టిన మోడల్ హౌస్ లలో బేస్మెంట్ లెవెల్ లో మూడు, రూఫ్ లెవెల్లో రెండు, స్లాబ్ లెవెల్ లో ఆరు ఇండ్లు ఉన్నాయి. ఈ సందర్బంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశాన్ని కరీంనగర్ లో గురువారం నిర్వహించగా, జిల్లా ఇంచార్జ్ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు హాజరై ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల జారీలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపేలా విశిష్ట సేవలు అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను, జిల్లా అధికారులను ప్రత్యేకంగా అభినందించారు.

## మానవత్వాన్ని చాటుకున్న అక్షయ పాఠశాల యాజమాన్యం

చొప్పదండి ప్రభాతవార్త:




మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలోని అక్షయ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యం మానవత్వాన్ని చాటుకున్నారు ఈ మేరకు గత కొద్ది కాలం కిందట రోడ్డు ప్రమాదంలో చీకట్ల మహేందర్ మృతి చెందడంతో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడింది మృతుని పెద్ద కూతురు ను నాణ్యమైన విద్యను అందించడంలో వారికి ఇబ్బంది కావడంతో అక్షయ పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు ప్రిన్సిపల్ తమ్మడి శ్రీమతి లు మృతుని కూతురికి ఉచితంగా విద్యను అందిస్తామని ఆ కుటుంబానికి భరోసా కల్పించి ఆదుకున్నారు ఈ సందర్భంగా పలువురు అక్షయ పాఠశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు ఎలాంటి ఫీజులు లేకుండా ఉచితంగా విద్యను అందిస్తామని పాఠశాల యాజమాన్యం తెలిపారు.

## రాణి అహల్య బాయిూ ఎంతో స్ఫూర్తి

### -బిజెపి జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలం కొలనూరు గ్రామంలో భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి ఆధ్వర్యంలో రాణి అహల్యాబాయి స్ఫూర్తిగా గ్రామంలోని పద్మశాలి కులస్తుల మహిళలతో వర్క్ షాప్ కార్యక్రమం నిర్వహించి అహల్య బాయి మహిళలకు ఆ కాలంలో గ్రామ గ్రామాన తిరుగుతూ మహేశ్వరి చీరల నేయడం వారు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని అలా మహిళల పట్ల చైత్నన్య ఏర్పడి వారి యొక్క స్థితిగతులను మెరుగుపరచుకోవడం, వారి యొక్క సేవలు గ్రామ గ్రామాన ప్రజలకు పాఠశాలలు అలాగే నేత కార్మికులకు బట్టలు నేయడం కార్యక్రమాలు ఎన్నో నిర్వహించారన్థిఅలాగే వారి స్ఫూర్తిగా కొలునూరు గ్రామంలోని మహిళలకు శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమానికి అహోలియా భాయ్ పెద్దపెల్లి జిల్లా కమిటీ కో కన్వీనర్ కాసగోని నిర్మలాదేవి తోపాటు గ్రామ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల పట్టణ శాఖ, కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం వివిధ ధాన్యాలకు ధర పెంచడమే కాకుండా రైతుల బాగు కోసం రైతు లేనిదే రాజ్యం లేదు అన్న నానుడిగా రైతును బలోపేతం చేసే దిశగా మోడీ చేస్తున్న పనులకు అండగా ఉంటామని వారికి ధన్య వాదాలు తెలియ జేస్తూ కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్, కిసాన్ మోర్చా అధ్యక్షులు సుంకరి బాలకిషన్ ,సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## తీరనున్న నారాయణపూర్ రిజర్వాయర్ నిర్వాసితుల కష్టాలు

### -ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషితో రూ. 43 కోట్లు విడుదల చేయడానికి హామీ ఇచ్చిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

గంగాధర,ప్రభాతవార్త:



గంగాధర మండలం నారాయణ పూర్ రిజర్వాయర్ నిర్వాసితుల కష్టాలు తీరనున్నాయి. కరీంనగర్‌లో రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖమంత్రి ఉత్తం కు మా ర్‌రెడ్డిని కలిసి నారాయణపూర్ రిజర్వా యర్ ను గురించి ఎమ్మెల్యే సత్యం వివరిం చారు. దీంతో స్పందించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రాజ ెక్టుకు ప్రజలు కేటాయించడం ఇప్పటికే ఆలస్యమైందని, ఇచ్చిన మాట ప్రకా రం నారాయణపూర్ ప్రాజెక్టు కింద భూసేకరణకు రూ. 23 కోట్లు,ప్రాజెక్టు పూర్తికి మరో రూ.20 కోట్లు కేటాయిస్తామని మంత్రి ఎమ్మెల్యే కు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ నారాయణపూర్ భూ నిర్వాసితుల కష్టాలను తాను స్వయంగా చూసినట్లు గుర్తు చేశారు. ప్రతిపక్షంలో నారాయణపూర్ రిజర్వాయర్ ను పూర్తి చేసి నిర్వాసితులను ఆదుకోవాలని పోరాటం చేసినట్లు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నారాయణపూర్ నిర్వాసితుల సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో గ్రామానికి వచ్చిన సంద ర్భంలో నారాయణపూర్ రిజర్వాయర్ పూర్తి చేస్తామని, నిర్వాసి తులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు రిజర్వాయర్ పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినట్లు, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్లను నారాయణపూర్ గ్రామానికి తీసుకువచ్చి, ఇక్కడి నిర్వాసితుల కష్టాలను ప్రత్యక్షంగా చూపించినట్లు తెలిపారు. దీంతో స్పందించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రిజర్వాయర్ను పూర్తి చేయడానికి నిధులు కేటాయిస్తామని ఆనాడు హామీ ఇచ్చినట్లు గుర్తు. ఇచ్చిన హామీ మేరకు రూ. 43 కోట్లు చేస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు. ఈ సందర్భంగా నారాయణపూర్ నిర్వాసితుల పక్షాన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

## బంగారు రైతు ఆయిల్ పామ్ అవగాహన సదస్సు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి మండల కేంద్రం లో ఆయిల్ పామ్ సాగు చేసిన రైతు మంచి ఆదాయం పొందవచ్చుఅని రైతులకు అవగాహన కల్పించారు అంతర పంటల ఆదాయం ఆయిల్ పామ్ తోటలలో నాలుగు సంవత్సరాలు తర్వాత ఆయిల్ పామ్ దిగుబడి ప్రారంభం అవుతుంది అని ఆయిల్ పామ్ తోటలో అంతర పంటగా పాక్షి క నీడ అవసరమాయ్యే, కోకో, వక్క, పంటల ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఆయిల్ పామ్ పెట్టిన రైతులకి లోహియా ఎడిబుల్ ఆయిల్స్ ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు ఈ కార్యక్రమం లో ఏఈవో రమ్య జోష్ణ లోహియా డిప్యూటీ మేనేజర్ హరీష్,ఫీల్డ్ ఆఫీసర్ వంశీ రైతులు సోమ మల్లారెడ్డి, గుర్రం మల్లారెడ్డి, గుర్రం భూమిరెడ్డి కళ్లెం లక్ష్మారెడ్డి మరిమడ్ల అంజయ్య, లోక వంశీధర్ రెడ్డి కునమల్ల చంద్రయ్య పలువురు రైతులు పాల్గొన్నారు

# అభివృద్ధిపై చర్చిస్తామని కెవిట్ ఇవ్వడం ఏంటి

**- ప్లాన్ లేకుండా ఆలయాన్ని మూసివేస్తామంటే ఊరుకోము**

**- బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ**

వేములవాడ, ప్రభాతవార్త:

అభివృద్ధి గురించి చర్చిస్తామని రాజన్న పరిరక్షణ సమితితో మాట్లాడటం, మరోవైపు దేవస్థానం ఈవో ద్వారా కెవిట్ నోటీసులు ఇవ్వడం ఏంటని బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ ప్రశ్నించారు. వేములవాడ పట్టణంలోని బీమేశ్వర గెస్ట్‌హౌస్‌లో రాజన్న ఆలయ పరిరక్షణ సమితి అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ విలేకరులతో మాట్లాడారు. దేవాలయ అభివృద్ధిని అడ్డుకుంటున్నామని అనడం వారి అవివేకానికి నిదర్శనమని, దేవాలయం అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని అన్నారు. ఇప్పటి వరకు ఎలాంటి ప్లాన్ లేకుండానే ఆలయాన్ని మూసివేస్తామని అనడం సమంజసం కాదని అన్నారు. అభివృద్ధిని అడ్డుకుంటామని ముందుగానే కోర్టు ద్వారా కెవిట్ నోటీసు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. దేవాలయ అభివృద్ధి ఏ డిపార్ట్‌మెంట్



చేస్తుందో వెల్లడించాలని, ఫైనల్ ప్లాన్‌ను ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. దేవాలయంలో జరిగిన అన్ని ధర్మశాలలకు ఎలాంటి పర్మిషనల్ లేదని, అన్ని నిర్మాణాలపై కోర్టుకు వెళ్తామని అన్నారు. అభివృద్ధిలో భాగంగా దేవాలయం లోపల ఎలాంటి దేవతా విగ్రహాలను ముట్టకున్న ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## రాజన్నను దర్శించుకున్న రాష్ట్ర ఎన్నికల కమిషనర్

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి గురువారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు ఎన్నికల కమిషనర్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కల్యాణ మండపంలో అర్చకులు ఆశీర్వదించగా, రాజన్న ఆలయ కార్య నిర్వహణ అధికారి కె.వినోద్ శేషవస్త్రం కప్పి లడ్డూ ప్రసాదం అందజేశారు. వీరి వెంట వేములవాడ తహశీల్దార్ విజయ్ ప్రకాష్ రావు, ప్రొటోకాల్ ఏఈఓ జి.అశోక్ కుమార్, ఆలయ పర్యవేక్షకులు వరి నర్సయ్య, ఆలయ ఇన్‌స్పెక్టర్ నూగురి నరేందర్, ఆలయ సిబ్బంది ఉన్నారు.

## సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అవాస్తవం

**- వేములవాడ రాజన్న ఆలయ ఈవో కె.వినోద్**

వేములవాడ, ప్రభాతవార్త:



సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అవాస్తవమని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈవో వినోద్ అన్నారు. జూన్ 15 నుంచి వేములవాడ రాజన్న ఆలయాన్ని మూసివేస్తున్నారని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై ఆయన స్పందించారు. ఆలయం మూసివేతపై కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని, భక్తులెవరూ ఈ వార్తలను నమ్మవద్దని, సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయవద్దని ఆలయ ఈవో వినోద్ కోరారు. వేములవాడ రాజన్న ఆలయం గురించి ఎలాంటి సమాచారం అయినా అఫిషియల్‌గా దేవాదాయ శాఖ నుంచి కానీ ఆలయ అధికారుల నుంచి వచ్చే సమాచారాన్ని మాత్రమే భక్తులు విశ్వసించాలని, ఎవరూ కూడా సోషల్ మీడియాలో వస్తున్న అవాస్తవాలను విశ్వసించవద్దని అన్నారు.

## ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

ప్రభాతవార్త–కొనరావుపేట:

కోనరావుపేట మండల కేంద్రంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టే రామచంద్రం ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. వరి ధాన్యానికి 2369 మతోదర పెంచడానికి సంతోషం వ్యక్తం చేస్తూ క్షీ రాభిషేకం చేశారు ఈ సందర్భంగా బిజెపి నాయకులు జింక వెంకటి బోయిని నరసయ్య కస్తూరి జైహింద్ రెడ్డి రాజేందర్ యాస శంకర్ కాసర్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## టిజెఎఫ్ రజతోత్సవ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

వేములవాడ, ప్రభాతవార్త:



తెలంగాణ జర్నలిస్టుల ఫోరం (టిజెఎఫ్) 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 31న హైదరాబాద్ జలవిహార్‌లో నిర్వహించనున్న రజతోత్సవ సభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను వేములవాడ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజె (హెచ్143) జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా, వేములవాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మహ్మద్ రఫీక్ మాట్లాడుతూ తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో ఆవిర్భవించిన టిజెఎఫ్ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవ సభను నిర్వహించడం జరుగుతుందని, రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆయాచితుల జితేందర్, ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, జిల్లా రమేష్, దేవరాజు, ప్రచార కార్యదర్శి షేక్ రియాజ్, కోడం గంగాధర్, హరీష్, విష్ణు, రాజేందర్, చౌటుపల్లి వెంకటేష్, దెబ్బేటి ప్రవీణ్, ఆసిమొద్దీన్, సంతోష్, అజారుద్దీన్, ఇమ్రాన్, ఫహద్ పాషా, సల్మాన్, శ్యాం, షోయబ్‌లతోపాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ మున్నూరు కాపు నూతన కార్యవర్గం ప్రమాణస్వీకార మహోత్సవం గురువారం కాపు సంఘం భవనంలో జరిగింది. అధ్యక్షులుగా కోయినేని బాలయ్య, ప్రధాన కార్యదర్శిగా సోమినేని మహేష్‌లు నూతన బాధ్యతలు చేపట్టిన వారిని కండువాలతో సత్కరించారు. గౌరవ అధ్యక్షులుగా నామాల పోచెట్టి, బింగి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మర్రిపల్లి మల్లేశం, ఉప్పుల దేవరాజు, వరిలక్ష్మినారాయణ, నామాల శేఖర్, ఆకుల శ్రీనివాస్, కూరగాయల శంకర్, కోశాధికారిగా రామతీర్థం వెంకటేష్, సంయుక్త కార్యదర్శిగా జయరపు శ్రీధర్, కార్యదర్శులుగా చిలుక దేవరాజు, ఇప్పపూల వినోద్, బుట్టి రమేష్, రైకనపట అంజయ్య, జాయింట్ కార్యదర్శిగాబోనాల శివ, మీడియా కన్వీనర్‌గా తొగరి కరుణాకర్, ముఖ్య సలహాదారులుగా చిలుక రమేష్, వరాల దేవయ్య, నామాల లక్ష్మిరాజం, నామాల రాజేశం, రామతీర్థం రాజు, బింగి మహేష్, కోయినేని శ్రీనివాస్, కోల రామ్మూర్తిలను నియమించారు. ఈ సందర్భంగా వారితో ప్రమాణస్వీకారం చేయించారు. కుల అభివృద్ధే లక్ష్యంగా నూతన కార్యవర్గం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# వేములవాడ వార్త

## ఖరీఫ్ పంటలకు మద్దతు ధర పెంచిన ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



వేములవాడ పట్టణ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఖరీఫ్ పంటలకు మద్దతు ధర పెంచిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ జై జవాన్ జై కిసాన్ నినాదాన్ని నిజం చేస్తూ నిన్నటి రోజున ఖరీఫ్ పంటలకు మద్దతు ధర పెంచడం సంతోషదాయకమన్నారు. అలాగే మన దేశ జవాన్లకు మద్దతుగా యుద్ధ పరికరాలు సమకూర్చి ఆపరేషన్ సిందూర్ సక్సెస్ కు పునాదులు వేయడాన్ని గుర్తు చేశారు. కిషన్ మోర్చా అధ్యక్షులు మామిండ్ల లక్షి ్మరాజం మాట్లాడుతూ ఖరీఫ్ పంటలకు మద్దతు ధరలు పెంచ్నడ తో మోదీకి పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కృష్ణస్వామి అన్నం నరసయ్య బిల్ల కృష్ణారి నేరెళ్ల సాయి బుర్ర మనీష్ కొన్నాల రఘుపతి బిజెపి నాయకులు రైతులు పాల్గొన్నారు..

## నేడు దేవుని తండాలో సివిల్ రైట్స్ డే

చందుర్తి మే 29 ప్రభాతవార్త:

చందుర్తి మండలం దేవునితండా గ్రామంలో శుక్రవారం సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చందుర్తి తాహాసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు, గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని గ్రామ ప్రజలు, అన్ని శాఖల అధికారులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని ఒడ్డెర కాలని నుండి స్మశాన వాటికి వరకు సిసి రోడ్డు నిర్మాణానికి ఈజిఎస్ నిధుల ద్వారా పది లక్షలు రూపాయలు మంజూరు కాగా గురువారం అట్టి సిసి రోడ్డు కు వ్యవసాయ మార్కెట్ కమిటి చెర్మెన్ చెలుకల తిరుపతి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితో మండల కేంద్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. నిధులు మంజూరికి కృషి చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసి గట్ల మీనయ్య, నాయకులు గడ్డం శ్రీనివాస్, కేసిరెడ్డి నర్సా రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, తర్రె లింగం, సామ మోహన్ రెడ్డి, పరందాములు, రత్నం, కుమార్, నవీన్ గంగాదర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి వైద్య శాఖపై సిఅండ్ఎండి గరం

-సింగరేణి వైద్యులు సామర్థ్యం నిరూపించుకోవాలి
-చిన్న చిన్న వ్యాధులకు మన వద్దే వైద్యం చేయాలి
-సింగరేణి వైద్య విభాగానికి ఏటా రూ.400 కోట్ల వ్యయం
-సమయ పాలన పాటిస్తూ అంకిత భావంతో విధులు నిర్వర్తించండి
-కోవిడ్ విషయంలోనూ అప్రమత్తంగా ఉండాలి
-అన్ని ఏరియాల వైద్యాధికారుల సిఅండ్ఎండి ఎన్.బలరాం సమీక్ష

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి వైద్య శాఖపై సంస్థ సిఅండ్ఎండి ఎన్.బలరాం గరం అయ్యారు. సింగరేణి కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందించడం కోసం ఖర్చుకు వెనకాడకుండా అన్ని రకాల వైద్య పరీక్షల యంత్రాలు, ఔషధాలు సమకూర్చటానికి యాజమాన్యం సంసిద్ధంగా ఉందని ఇప్పటికే పలు మార్లు చెప్పినట్లు, అయినప్పటికీ కొన్ని ఏరియా ఆసుపత్రుల నుండి ప్రతిపాదనలు పంపడంలో ఎందుకు శ్రద్ధ వహించడం లేదని సింగరేణి వైద్య శాఖపై సంస్థ సిఅండ్ ఎండి ఎన్.బలరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియా ఆసుపత్రుల ప్రధాన వైద్యాధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రుల యాజమాన్యాలు తక్షణమే వారికి కావాల్సి ఉన్న కనీస వైద్య పరికరాలు, అవసరమైన మందుల ప్రతి పాదనలు పంపించాలని, తన తదుపరి తనిఖీలలో ఏ ఒక్క పరికరం లేదు అనే మాట రాకూడదని హెచ్చరించారు. వార్షిక ప్రణాళిక పేర్లతో సంబంధం లేకుండా ఎప్ప టికప్పుడు ఏఏ పరిక రాలు కావాలన్నది నిర్ధారిం చు కొని ప్రతిపాదనలు పంపిం చాలన్నారు. ఇప్పటికే ఏరియా ఆసుపత్రులకు వైద్యుల్ని కేటాయించామని, ఇంకా అవసరమైన వైద్యుల్ని, టెక్నీషియన్‌లను సమకూర్చేందుకు యాజమాన్యం సంసిద్ధంగా ఉందన్నారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న రోగులకు ఏరియా ఆసుపత్రుల్లో వైద్యం అందించే అవకాశం ఉన్నప్పటికీ అలా చేయకుండా వెంటనే హైదరాబాద్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారని, తద్వారా గత మూడేళ్లలో 30 కోట్ల రూపాయలు ఉన్న రిఫరల్ బిల్లులు ఇప్పుడు రూ100 కోట్లకు చేరాయి అన్నారు. కంపెనీ డాక్టర్లు తమ సమర్థతను, నైపుణ్యాన్ని చూపించకుండా ప్రతి చిన్న కేసును రిఫర్ చేయడం ఆశ్చర్యం కలిగిస్తుంది అన్నారు. డాక్టర్లు అంకితభావంతో వైద్య సేవలు అందించాలని, విధి నిర్వహణలో పూర్తి క్రమశిక్షణ పాటించాలని ఆయన కోరారు. సింగరేణి ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కోసం యాజమాన్యం ఏటా 400 కోట్ల రూపాయలను వెచ్చిస్తోంది. ఆసుపత్రులను ఆధునికీకరిస్తోందని తెలిపారు. హైదరాబాద్ లోనూ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణిలో పనిచేస్తున్న వైద్యులంతా పూర్తి అంకిత భావంతో పనిచే యాలని, కార్మికుల నమ్మకాన్ని గెలచుకోవాలని సూచించారు. గతంలో వైద్య సేవలకు నిధుల మంజూరులో అనేక ఆటంకాలు ఉండేవని, కానీ ఇప్పుడు ఎటువంటి కోతలు, తగ్గింపులు లేకుండా నిధులు మంజూరు చేయటానికి యాజమాన్యం సిద్ధంగా ఉందని, ఈ సానుకూల దృక్పథాన్ని సద్వినియోగం చేసుకోవాల్సి న బాధ్యత ఆసు పత్రుల యాజమాన్యాలపై ఉందని చ్కైర్మన్ పేర్కొన్నారు. కాగా, కోవిడ్ వ్యాప్తి జరిగినట్లయితే దానిని ఎదుర్కొనేందుకు అన్ని ఏరియా ఆసుపత్రుల్లో తగిన విధంగా సంసిద్ధమై ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు డి.సత్య నారాయణరావు, ఎల్‌వి. సూర్యనారాయణ రావు, కె.వేంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్‌డిఎం. సుభానీ, జిఎం (మార్కెటింగ్) ఎన్‌వి. రాజ శేఖరరావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్, అన్ని ఏరియా ఆసుపత్రుల ముఖ్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌సి విద్యార్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన అలుగు వర్షిని

## ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు యాసర్ల రాజ్‌కుమార్

గోదావరిఖని, ప్రభాతవార్త:



గురుకుల సొసైటీ కార్యదర్శి అలుగు వర్షిని దళిత విద్యార్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడారని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు యాసర్ల రాజుకుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల ఒక సమావేశంలో ఆమె చేసిన వ్యాఖ్యల పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ఎస్‌సి విద్యార్థులు అధికంగా చదువుతున్న గురుకుల పాఠశాలలను ఉద్దేశించి ఇక్కడ చదువుతున్నవాళ్లు ఎవరూ ఉన్నత కుటుంబాలకి చెందినవాళ్లు కారు, కూర్చున్న దగ్గరికి తిండి రాదు పనులు చేయాల్సిందే, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాల్సిందే వంటి వ్యాఖ్యలు చేయడం ఆమెకు దళితుల పట్ల ఉన్న చులకన భావానికి నిదర్శనం అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు కేవలం ఎస్‌సి విద్యార్థులపై దాడి చేస్తున్న ట్లుగా భావిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. గురుకులాలు అనేవి పేద వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఏర్పాటు చేసిన ప్రతిష్టాత్మక సంస్థలు, అలాంటి వేదికపై చదువుతున్న విద్యార్థులను చిన్నచూపు చూడడం అసహ్య కరమైన చర్య అన్నారు. రాజ్యాంగ పరంగా సమానత్వానికి, స్వాభిమానానికి తూటా వేసే విధంగా మాట్లాడిన అలుగు వర్షిణి తక్షణమే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, ఎస్‌సి విద్యార్థులకు ఆమె చేసిన అవమానానికి గాను ఆమె బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, ఈ వ్యవహారంపై ప్రభుత్వం నిష్పక్షపాతంగా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలి అని యాసర్ల రాజ్‌కుమార్ పేర్కొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలం జీలకుంట గ్రామ మాజీ సర్పంచ్ రౌతు సాంబరావు (శ్యామ్ రావు) మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపిన అనంతరం మండలంలో ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో మాజి ఎంపీపీ గోపగని సారయ్య గౌడ్ , మాజి మార్కెట్ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ,మాజి వైస్ ఎంపీపీ పిట్టల రవికుమార్ , అరైలి రమేష్ , కందుల అశోక్ , రాజమల్లు , సదయ్య , కొమురయ్య ,బాపురావు , మనోజ్ తదితరులు పాల్గొన్నారు...

# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం వరకు రోడ్డు వేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు వినతి

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

జిల్లాలోని గురువారం ఎల్ ఎల్ గార్డెన్ నుండి గుట్ట రాజరాజేశ్వర దేవాలయము వరకు గల లింకు రోడ్డుకు గౌరవనీయులైన లీలితి ప్రారంబోత్సవము చేశారు. అట్టి కార్యక్రమములో శ్రీ సూర్య ధన్వంతరి దేవస్థానం కమిటి వారు కలిసి వేసే రహదారిలో మద్యలో నుండి శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయముకు వెళ్ల రహదారి దాదాపు కేవలము 200 ఫీట్స్ మాత్రమే కలదు. భక్తులు రావడానికి చాల ఇబ్బందులు ఎదురు అవుతున్నాయి., ముఖ్యంగా వానకాలం నడవడానికి కూడ రావడం లేదు, కావున ఈ రహదారికి సిమెంటు రోడ్డు శాంక్షన్ చెయ్యగలరని లీలితి గార్కి దేవస్థానము తరుపున కమిటి వారు వినతి పత్రం యివ్వననది. యిట్టి కార్యక్రమములో పాల్గొన వారు. ఫౌండర్ చైర్మన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, అధ్యక్షులు పాల్తెపు శంకర్, ఉపాధ్యక్షులు డాక్టర్ గుడిసె వెంకట్రాజం, ప్రధాన కార్యదర్షి వడ్లగట్ట శంకర్, ఆర్గనైసింగ్ సెక్రటరీ వొడ్నాల శ్రీనివాస్, ధర్మకర్త త వుటు రామచంద్రం. గుమ్మళ్ల అంజయ్య ఉన్నారు.



# మంథని వార్త



# కొరియర్ సర్వీసెస్ ఫుడ్ డెలివరీ చేసేవారు ఈశ్రం పోర్టల్లో పేర్లను నమోదు చేసుకోవాలి

## -సహాయ కార్మిక శాఖ కార్యదర్శి రవీందర్

మంథని రూరల్ ప్రభాత వార్త:



మంథని పరిధిలో కొరియర్ హోమ్ సర్వీసెస్ ఫుడ్ డెలివరీ ఏసీ టెక్నీషియన్ గ్రాఫిక్ డిజైనర్ వీడియో ఎడిటర్ నిర్వహించేవారు. ఈశ్రం పోర్టల్లో పేర్లు నమోదు చేసుకోవాలని మంథని సహాయ కార్మిక కార్యదర్శి డి. రవీందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్మిక ఉపాధి మంత్రిత్వ శక్తి అమెజాన్ ఫ్లిప్కార్ట్, జొమాటో స్విగ్గి సంస్థల్లో పని చేసే వారిని గిగ్ కార్మికులుగా గుర్తిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వర్తింపజేస్తుందని కార్మికులకు సందేహాలు ఉంటే 144 34 హెల్ప్ లైన్ నెంబర్‌కుఫోన్ చేసి సందేహాలను పరిష్కరించుకోవాలని వారు సూచించారు.

# ఇసుక లారీలను నియంత్రించడంలో అధికారులు విఫలం

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం గద్దలపల్లి గ్రామంలో బుధవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో ఇసుక లారీ ప్రమాదానికి గురైంది గురువారం సిపిఎం ప్రజా సంఘాల నాయకులు ప్రమాద సంఘటన స్థలం వద్ద గ్రామస్తులతో కలిసి నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ అడవి సోమనపల్లి క్వారీకి వెళ్లే ఇసుక లారీ దారితప్పి ఖమ్మంపల్లి ఇసుక క్వారీకి వెళ్లడం జరిగిందని అక్కడ ఇసుక లోడ్ చేయకపోవడంతో తిరుగు ప్రయాణంలో డ్రైవర్ మద్యం మత్తులో ఉండి అధిక స్పీడుతో వెళ్లడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని అన్నారు ప్రమాదం రాత్రి ఎనిమిది గంటల ప్రాంతంలో జరిగిందని ఆ సమయంలో జన సంచారం లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని లేకపోతే పెద్ద మొత్తంలో ప్రాణ నష్టం జరిగేదని అన్నారు. రాత్రి సమయంలో ఇసుక లారీలు నడపరాదని నిబంధనలు ఉన్నప్పటికీ మంథని నియోజకవర్గంలో రాత్రి సమయంలో విచ్చలవిడిగా ఇసుక రవాణా జరుగుతుందని అన్నారు డ్రైవర్లు మద్యం సేవించి అధిక లోడుతో అధిక వేగంతో నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఇసుక లారీలను నియంత్రించడంలో సంబంధిత అధికారులు విఫలం చెందారని మంథని నియోజకవర్గం లో విచ్చలవిడిగా ఇసుక మాఫియా కొనసాగుతుందని అన్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ నిరసన కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ తో పాటు గ్రామస్తులు అడ్డూరి రాజయ్య, అడ్డూరి సంపత్, ముత్యాల దుర్గయ్య, రాజేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మజ్జిగ పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో తూముల అశోక్ రావు సహకారంతో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో గురువారం ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు చింతల రాజిరెడ్డి, తూముల రాజేశ్వర్ రావు, చందుపట్ల మల్లారెడ్డి, కోలేటి శ్రీనివాస్, కొమురవెల్లి సుధాకర్, చిలుకలపెల్లి తిరుపతి, కొల్లూరి శ్రీనివాస్, బయ్యాగోనీ శ్రీనివాస్, అవునూరి శ్రీనివాస్, చింతకింది కృష్ణ, నామని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం..

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

ప్రభుత్వ విద్యను ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దామని నాణ్యమైన విద్యను అందించడానికి అందరం కలిసి కృషి చేద్దామని కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య అన్నారు. ఆయన గురువారం జిల్లా కేంద్రంలోని పలు ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాలను సందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడారు.. ప్రస్తుతం ఉపాధ్యాయులకు ఇస్తున్న వృత్యంతర శిక్షణను వినియోగించుకొని బోధన అభ్యసన సామర్థ్యాలను పెంచుకొని సాంకేతికతను అభివృద్ధి చేసుకొని నూతన ఒరవడికి అనుగుణంగా విద్యను బోధించడానికి ఆధునిక పద్ధతిలో బోధనోపకరణాలను ఉపయోగించుకొని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బోధించాలని సూచించారు ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఉపాధ్యాయులు తమవంతుగా ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను వచ్చేలా చూడాలని ఈ సంవత్సరం పెద్ద ఎత్తున ఎన్రోల్మెంట్ చేయాలని పేర్కొన్నారు.. జిల్లా విద్యాధికారి కె రాము మాట్లాడుతూ జిల్లాలో సమర్థవంతంగా పాఠశాలల్లో బోధన నడుస్తోందని మరింత మెరుగుపరచుకోవడానికి ఈ ఉపాధ్యాయ శిక్షణ ఉపయోగపడుతుందని అన్నారు పూర్తి స్థాయిలో జిల్లాలోని ఉపాధ్యాయులు అందరికీ చక్కని వసతితో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా జిల్లాకు వచ్చిన ఎమ్మెల్సీ కొమురయ్య గారికి జిల్లా విద్యాశాఖ తరఫున స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం ఆపరేషన్ సింధూరం విజయవంతమైనందుకు భారత సైన్యానికి మద్దతు అభినందనలు తెలుపుతూ జరిపిన ప్రదర్శనలో పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు సత్యనారాయణ రాజేష్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు బోనగిరి దేవయ్య బోయినపల్లి ప్రసాదరావు అయిల్నేని నరేందర్ రావు ఒడ్నాల రాజశేఖర్ లింబగిరి స్వామి మచ్చ శంకర్ వేల్పుల స్వామి సురేందర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

# సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే ముందంజ

**-ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం**

**-అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు**

**-మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



దేశంలో ఎక్కనులేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ ఫలాలు అమలు చేయడం జరుగుతుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో మాజీ మంత్రివర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా ఒక్కొక్క పథకాన్ని అమలు చేయడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారుబీజేపీ పాలిత రాష్ట్రాల్లో రుణ మాఫీ చేయాలని కనీసం ఆలోచన కూడా చేయకపోవడం బీజేపీ రైతు వ్యతిరేక విధానాలు నిదర్శనం అని విమర్శించారు.బీ ఆర్ ఎస్ ప్రభుత్వంరుణ మాఫీ చేయలేక చేతులు ఎత్తేసింది.కనీసం ఎన్నికల ప్రణాళికలో కూడా పొందుపర్చలేక పోవడం ఇందుకు నిదర్శనం.రుణ మాఫీ చేయాలనే ఆలోచన కాంగ్రెస్ మినహా ఏ పార్టీ చేయలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత రవాణా అంటే బీ ఆర్ ఎస్ ఎద్దేవ చేసింది.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉచిత రవాణా సౌకర్యం కల్పించాం.గృహ అవసరాలకు 200 ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం500లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తుంది. సన్నారకాలకు మద్దతు ధరకు అదనంగా రూ.500 బోనస్ ఇస్తున్నాం.మహిళలకు ఉచిత వడ్డీ కార్యక్రమం..నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించాలని రాజీవ్ యువ వికాసం అమలు. చేస్తున్నాం.కేంద్ర ప్రభుత్వం 60 లక్షలు కుటుంబాలు మాత్రమే రేషన్ కార్డులు మంజూరు చేస్తే..కాంగ్రెస్ పార్టీ కోటి కుటుంబాలకు రేషన్ కార్డు అందజేస్తుంది.ప్రభుత్వం ప్రచార ఆర్భాటాలకు వెళ్లకుండా రేషన్ కార్డు అందజేస్తుంది.గతంలో పంపిణీ చేసిన దొడ్డు రకం బియ్యం ఉపయోగం లేకపోవడం తోప్రజా పంపిణీ ద్వారా సన్న బియ్యం అందజేస్తున్నాం.ప్రతి ఒక్కరికి ఉచితంగా 6 కిలోలు అందజేస్తుంది.రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర గిట్టుబాటు కావడం లేదు అని ప్రతి క్వింటాల్ పై 500 బోనస్ ఇస్తుంది.కేంద్ర ప్రభుత్వం వరి కి కనీసం 500 పెంచాల్సి ఉండగా కేవలం 69 పెంచారు.వరి క్వింటాల్ కు 2320 కి తోడు రూ.500 పెంచుతుందని భావిస్తే రైతాంగం పట్ల కేంద్ర ప్రభుత్వం నిరక్ష ్యంతో కేవలం 69 పెంచింది.ఎకరానికి కనీసం 30 వేల పెట్టుబడి అవుతుంది.పప్పు దినుసులు కనీసం పదివేలు ఉంటే తప్పా గిట్టుబాటు కాదు...పప్పుదినుసులు 78 వేల కు మించి మద్దతు ధర లేదు.2004 నుండి 2014 యూ పి ఏ మద్దతు 650 ఉండే 1400 ఉన్నది.యూ పి ఏ హయంలో వరి ధాన్యం మద్దతు ధర రెండింతలు పెరిగింది.బీజేపీ పాలనలో క్వింటాల్ కు రూ.1400 నుండి 2389లకు పెరిగింది. కనీసం రెండింతలు కూడా పెరగలేదు.రైతుల పట్ల బీజేపీ ప్రభుత్వం సానుకూలంగా ఉంటే జాతీయ స్థాయిలో రుణమాఫీ చేపట్టాలి.యు పి ఏ హయంలో ఏక మొత్తంగా లక్ష రూపాయి మాఫీ చేసినం.బీజేపీ అంబానీ, అదానీ లాంటి వ్యాపార వేత్తలకు రుణాలు మాఫీ చేస్తోంది. రైతులకు మాత్రం రుణ మాఫీ చేయడం లేదు.పెరిగిన ఉత్పత్తి ధరలను పరిగణలోకి తీసుకుని మద్దతు ధర పెంచాలి. వరి ధాన్యం, మొక్క జొన్న క్వింటాల్ కు కనీసం 500 కు పెంచాలి.చిరు ధాన్యాల వియోగం పెరగాలి.. ప్రోత్సాహకంగా ఉంటే సాగు పెరుగుతుంది.పప్పు దినుసులకు కనీసం మద్దతు ధర పది వేలు కల్పించాలి.బీజేపీ 69 పెంచి ఆర్భాటం చేయడం అంటే ఎలా.. కిషన్ రెడ్డి గారు.. క్వింటాల్ కు 500లు పెంచితే సంబరాల్లో మేము కూడా పాల్గొంటాం..ప్రతిపక్షం ప్రశ్నలు లేవనెత్తాలి.. నిర్మాణాత్మకంగా వ్యవహరించాలి.ప్రతిపక్షం అంటే బట్ట కాల్చి మీద వేయడం కాదు.. హరీష్ రావు లాంటి సీనియర్ అలా మాట్లాడడం సరి కాదు.రోలవాగు ప్రాజెక్ట్ వ్యయం రెండింతలు అయింది.కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యయం 36 వేల కోట్ల నుండి మూడింతలు1 లక్ష 20 వేలకు పెరిగింది.కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యయం 36 వేల కోట్ల నుండి మూడింతలు1 లక్ష 20 వేలకు పెరిగింది.2014 లో రికార్డు తీసుకోండి..కాలే యాదయ్య పార్టీ మారినప్పుడు నేను మాట్లాడింది..పార్టీ మారిన వారి గురించి కాదు..చట్టం గురించిపార్టీ మారడం గురించి నేను తప్పు పట్టడం లేదు..నిభందనలు అనుసరించాలి..అంటున్నానుకేశవ రావు పార్టీ మారేటప్పుడు పదవికి రాజీనామా చేశారు.దానం నాగేందర్ పార్టీ మారినప్పుడు పదవికి రాజీనామా చేసి పార్టీలో చేరారన్నారు ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ రాజేందర్ దుర్గయ్య ఎంప భారీ మొగిలి రాధా కిషన్ రావు రమేష్ సురేందర్ రఘువీర్ గౌడ్ మధు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త



## ఉన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

ధర్మారం ప్రభాతవార్త:

మండలంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కాలేజీల్లో చదువుతున్న, చదువు పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులకు ఉపాధి కల్పన లక్ష ్యంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మల్లాపూర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ . కే. దేవసేన తెలిపారు. ఇటీవల కాలంలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి అలుగు వర్షిణి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారన్నారు.ఉన్నతి ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు ఉచితంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఉంటుందన్నారు 18 నుండి 25 సంవత్సరాల వయసు కలిగిన విద్యార్థులు శిక్షణకు అర్హులు అన్నారు. జూన్ మాసం లో రాష్ట్ర వ్యాప్తంగా 239 సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం చదువుకుంటున్న విద్యార్థులతో పాటు చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులు సైతం నియమ నిబంధనల ప్రకారం శిక్షణకు అర్హులన్నారు శిక్షణ అనంతరం ఉపాధి ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నట్లు పేర్కొన్నారు . పదవ తరగతి , ఇంటర్మీడియట్ , ఐటీఐ, పాలిటెక్నిక్ , డిగ్రీ పూర్తి చేసిన , డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులతో పాటు , చదువు మధ్యలో మానేసి 18 నుండి 25 సంవత్సరాలు వయసు కలిగిన వారు ఈ శిక్షణకు అర్హులన్నారు. శిక్షణకు హాజరయ్యే విద్యార్థులు మల్లాపూర్ గురుకుల పాఠశాల కాలేజీలో తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. వివరాలకు పాఠశాల కార్యాలయంలో సంప్రదించా లని ప్రిన్సిపల్ దేవసేన తెలిపారు.

## పేద విద్యార్థుల పట్ల కార్యదర్శి అలుగు వర్షిని వ్యాఖ్యలు శోచనీయం

**-ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చెన్న కుమారస్వామి**

ఎండపల్లి, ప్రభాతవార్త:



పేద విద్యార్థుల పట్ల సాంఘిక సంక్షేమ గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిని చేసిన వ్యాఖ్యలు ఆక్షేపనీయమని, తక్షణమే కార్యదర్శి బాధ్యతల నుండి ప్రభుత్వం తప్పించాలని ఉమ్మడి వెల్గటూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చేన్న కుమారస్వామి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది పేద విద్యార్థులు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుకుంటూ విద్యను అభ్యసిస్తున్నారనీ ,ఇటీవల ఒక గురుకుల ప్రిన్సిపాల్ తో జరిగిన సంభాషణ లో పేద విద్యార్థులు వారి పనులు వాళ్లే చేసుకోవాలని, వారు ఏమన్నా ఉన్నత కుటుంబానికి చెందినవారా అని, వారి పనులు వారు చేసుకోలేరా అని బలహీన వర్గాల పట్ల వారికున్న భావాన్ని బహిరంగా బయట పెట్టడం వారి ఆలోచనా విధానానికి నిదర్శనం అని వారి మూత్రశాలలు పరిసరాలు వారి శుభ్రం చేసుకోవాలని, హేళనగా చేసి మాట్లాడడం అవివేకమని వెంటనే ప్రభుత్వం ఈ విషయం పై స్పందించి సాంఘిక సంక్షేమ గురుకులాల కార్యదర్శినీ తక్షణమే తొలగించాలని సందర్భంగా డిమాండ్ చేశారు.

# విగ్రహాన్ని ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

**-కఠినంగా శిక్షించాలని రాస్తారోకో**

ఓదెల ప్రభాతవార:

ఓదెల మండ్నల పొత్కపల్లి గ్రామంలో రైల్వే గేట్ దగ్గర లో ఉన్న పోచమ్మ గుడి ముందు ఉన్న పోతులింగేశ్వరా స్వామి విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం తో ధ్వంసం చేసిన నిందితులను వెంటనే శిక్షి ంచాలని ఓదెల మండలం హిందూ బంధువుల ఆధ్వర్యంలో.పొత్కపల్లి రైల్వేగేట్ ధగ్గర రాస్తా రోకో చేశారు రోడ్డు పైన ధర్నా చేశారు గత కొంత కాలంగా ఓదెల మండల కేంద్రంలో హిందూ దేవాలయాల పైన గుర్తు తెలియని వ్యక్తులు దాడులు నిర్వారహిస్తున్నారని సరిగ్గా రెండు నెలల క్రిందట కోమిరే గ్రామం లో కూడా గుర్తు తెలియని వ్యక్తులు పోచమ్మ గుడిలో విగ్రహాన్ని ధ్వంసం చేయడం జరిగిందని కేవలం హిందూ దేవాలయాలనే టార్గెట్ చేసి దాడులు నిర్వహించడం జరుగుతుందని కాబట్టి హిందూ సమాజం మొత్తం దీనిని ముక్తా కంఠం తో ఖండిస్తున్నారని మన ధర్మాన్ని మన దేవాలయాలను కాపాడుకునే బాధ్యత మన అందరిదని హిందూ దేవాలయాల



జోలికి వస్తే ఎవ్వరి నీ వదిలే ప్రసక్తి లేదని భవి ష్యత్తులో మళ్ళీ ఇలా దేవాల యల పైన దాడి చేస్తే తీవ్ర పరిణామల్ని ఎదుర్కోవాల్సి వస్తుంది అని హెచ్చరించారు. కాబట్టి దాడులు చేస్తున్నటువంటి వ్యక్తులను వెంటనే పట్టుకొని శిక్షి ంచాలని స్థానిక పోలీసు అధికారులను కోరారు ఈ కార్య క్రమంలో బీజేవైఎం నాయకులు దాత రాకేష్ పటేల్ తీర్థలా కుమార్ పుల్లూరి పృథ్వీ రాజ్ రానీల్ రావు పులి కొమురయ్య శాతల్ల కుమార్ రాంనేని రాజేందర్ రాచర్ల అశోక్ మేడదుల రాజు సత్యనారాయణ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# పోలీసులు శాంతి భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలి

**-రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా**

పెద్దపల్లి జిల్లా బ్యూరో
(గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిరక్ష్యంగా వ్యవహరించకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ పోలీస్ అధికారులకు సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ గురువారం కమిషనరేట్ కార్యాలయంలో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపిలు, అడిషనల్ డిసిపి అడ్మిన్, ఎసిపిలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్లవారిగా పెండిరగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పెండిరగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయడంతోపాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాల్సిందిగా, అలాగే మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగంగా స్పందించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారి పట్ల కఠినంగా వ్యవహరంచాలని సూచించారు. దొంగత నాలు జరగకుండా అధి.కారులు నిరంతరం అప్ర మత్తంగా ఉంటూ, విజ బుల్ పోలీసింగ్, పెట్రో లింగ్ ముమ్మరం చేయా లని, ప్రధానం చోరీలకు పాల్పడిన నేరస్థులను గుర్తించ డంతోపాటు చోరీ సోత్తును స్వాధీనం చేసుకో వడంలో అధికారులు సమయస్ఫూర్తి వ్యవహ రిస్తూ దర్యాప్తు



కొనసాగిం చాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి సంబంధిత డిపా ర్ట్మెంట్ అధికారులతో కలిసి తగు జాగ్రత్త చ ర్యలు తీసుకోవాలని సూ చించారు. బక్రీద్ సంద ర్భంగా ఏ ర్పాటు చేసిన చెక్ పోస్టలలో అప్రమ త్తంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. బక్రీద్ పండుగ సందర్భంగా పీస్ కమిటీ మీటింగ్ నిర్వహిం చాలని సూచించారు. తరుచుగా నేరాలకు పాల్పడే నేరస్థులపై సస్పెక్ట్, రౌడీ షీట్లు తెరవాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించి ముందస్తు సమాచారాన్ని సేకరించాల్సి ఉంటుందని, పోలీస్ అధికారులు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారితో స్నేహపూర్వకంగా ఉండాలని, భాధ్యయుతంగా విధులు నిర్వహిస్తూ బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి మల్లారెడ్డి, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, మంచిర్యాల ఎసిపి ఆర్.ప్రకాష్, పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఎసిపి రవి కుమార్, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్, ఎఆర్ ఎసిపి ప్రతాప్, ఎఓ శ్రీనివాస్, సిఐలు, వివిధ వింగ్స్ ఇన్‌స్పెక్టర్‌లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:








నకిలీ విత్తనాలు అరి కట్టేందుకు జిల్లాలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అధ్యక్షతన నేరాల సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో డీఎస్పీలు, సి.ఐ లు వివిధ పోలీస్ స్టేషన్ల నుంచి ఎస్ఐలు పాల్గొన్నారు.ఈ యొక్క సమావేశం లో ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ కేస్ లపై పురోగతి, జిల్లా వ్యాప్తంగా నమోదైన తాజా నేరాల విశ్లేషణ, నేర నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, సీసీటీవీ వ్యవస్థల ప్రాముఖ్యత మరియు వాటి నిర్వహణ,రాత్రి గస్తీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, మహిళల భద్రతపై,రోడ్డు ప్రమాదాల నివారణ, డ్రగ్స్ మరియు అసాంఘిక కార్యకలాపాల పై తీసుకోవాల్సిన చర్యలపై ఎస్పి అధికారులతో చర్చిం చడం జరిగింది.ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.... ఇప్పటివరకు నమోదైన కేసులలో నాన్ గ్రేవ్ కేసులు, గ్రేవ్ కేసుల విషయంలో తీసుకోవలసిన చర్యలు గురించి అధికారులకు వివరించారు. గుర్తుతెలియని మృతదేహాలు దొరికినప్పుడు కేసు నమోదు చేయగానే వెంటనే ఫోటోలు సీసీటీఎన్ఎస్ లో అప్లోడ్ చేయాలని సూచించారు దీని ద్వారా ఎక్కడైనా మిస్సింగ్ పర్సన్ ఉంటే రాష్ట్రవ్యాప్తంగా గుర్తించి మిస్సింగ్ కేసులను ఛేదించవచ్చని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించాలని,బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాల పై నిఘా ఉంచాలని వారి పై కేస్ లు నమోదు చేయాలని అన్నారు. జిల్లాలో గంజాయి,మత్తు పదార్థాలు పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు జిల్లా పోలీస్ యంత్రంగం ప్రత్యేక ప్రణాళికలను ఏర్పాటు చేసుకొని మండలాల్లో, గ్రామాల్లో నిత్యం తనిఖీలు నిర్వహించాలని అన్నారు. రాబోవు బక్రీద్ సందర్భంగా జిల్లా లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మరియు గోవుల అక్రమ రవాణా, గోవధను నివారించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. సంతలో కొనుగోలు చేసిన పశువులకు, సంబంధిత పశు వైద్యాధికారిచే ఆరోగ్య మరియు రవాణాకు అనుమతి పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. గోవుల రవాణా జరిగే ప్రాంతాల్లో నిరంతరం నిఘా ఉంచాలని అక్రమంగా గోవులను రవాణా చేస్తున్నారనే సాకుతో బృందాలుగా ఏర్పడి అల్లర్లకు కారణమయ్యే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నకిలీ విత్తనాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా.జిల్లా పరిధిలో నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయాలకు పాల్పడే విక్రయదారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులను నమోదుచేయాలని అదికారులను ఆదేశించారు.గతంలో నకిలీ విత్తనాల ను అమ్ముతూ పట్టుబడ్డ వారి వివరాలను సేకరించాలని సూచించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు తిరుపతి నాయక్ ,శ్రీనివాస్ గార్లతో ప్రత్యేక అవగాహన కార్యక్రమని ఏర్పాటు చేసి నకిలీ విత్తనాలను అరికట్టడానికి మరియు వాటిని గుర్తించడానికి తీసుకోవలసిన చర్యల గురించి వివరించారు. పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు ప్రశాంతంగా జరగడం లో, విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ యొక్క సమావేశంలో అదనపు ఎస్పి భీమ్ రావు, డిఎస్పిలు వెంకట రమణ, రఘు చంధర్, రాములు, రంగారెడ్డి మరియు డిసిఆర్బి, ఎస్ బి, ఐటీ కోర్, సి సి, ఎస్ ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,ఆరిఫ్అలీఖాన్,రఫీక్ ఖాన్, శ్రీనివాస్ రిజర్వ్ ఇనస్పెక్టర్ వేణు మరియు సి.ఐ లు వేణుగోపాల్,రామ్ నరసింహారెడ్డి,రవి,అనిల్ కుమార్, కృష్ణ రెడ్డి, సురేష్ ,మరియు ఎస్.ఐ లు,దీదిళితీ, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతన్న నీకు వందనాలన్నా!

చిగురుమామిడి, ప్రభాత వార్త:

ప్రపంచ ఆకలిని తీర్చటానికి నిరంతరం కృషి చేస్తూ,
ఎటువంటి ప్రచారాలు చేసుకోని నిజమైన నాయకుడు...
ప్రకృతి ఆపదలన్నీ పరీక్షలుగా చేసుకొని పరిశోధనలు చేస్తూ
కదిలే నిజమైన సైంటిస్టు...
తన చెమట చుక్కల్ని జీవకణాలుగా మలిచి
ధరణికి ఎరువును పోసే వైద్యనిపుణుడు...
ఊటబావిని డబ్బగా చేసి నీటిచుక్కలనే అమృతంగా మలచి
నేలమ్మ కడుపునింపే నిజమైన తండ్రి...
వ్యవసాయ కంచంలో,ఆకలి మెతుకులను పెట్టీ ముల్లోకాల కడుపును
నింపే నిజమైన చక్రవర్తి...
భుజాలు కాయలు కాసిన,కాయం సొమ్మసిల్లి పోయినా,
పంట పొలాలని ప్రపంచ మార్కెట్ కు అందించే నిజమైన ధర్మరాజు...
వడగండ్లు వచ్చి,కడగండ్లు మిగిల్చినా, తుఫానులొచ్చి తుటాలుగా
మారినా, ఎదురిస్తూ ముందుకుపోయే నిజమైన సైనికుడు...
పంటను జంటగా భావించే ప్రేమికుడు...
గడ్డిని మోసం చేయని స్నేహితుడు...
వికృతిని ప్రకృతిగా మార్చే శ్రామికుడు...
విపత్తుకు బంధియై విత్తనమేసే రక్షకుడు...
పోటీలను తట్టుకొని పొట్టను నింపే కార్మికుడు...
కాలంతో కలకాలం పోటిపడే కర్షకుడు...



## వీణవంక మండలంలో
# జోరుగా బెల్ట్ దందా

**- మద్యం మత్తులో కార్మికులు, యువకులు**

**- అధిక ధరలకు విక్రయాలు**

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రము మినహా మండలములోని 25 గ్రామాల్లో జోరుగా బెల్ట్ షాపులు కొనసాగుతున్న, అధిక ధరలకు మద్యం విక్రయించిన ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని మండల ప్రజలు అంటున్నారు. వీణవంక మండల కేంద్రంలో రెండు దుకాణాల పరిధి, చల్లూరులోని రెండు మద్యం దుకాణాల పరిధిలో సుమారు 200ల అనుమతి లేని మద్యం దుకాణాలు కొనసాగుతున్నాయని, ఆయా దుకాణాల్లో విస్కి పావు సీసాకు 20 రూపాయలు, అర్ధసీసా కు రూ. 40 చొప్పున, బీర్లకు కనీస ధర కంటే రూ. 20 చొప్పున అధిక ధరలకు విక్రయిస్తూ.... దందా మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతున్న బెల్ట్ షాపు యజమానులు మద్యం దుకాణదారుల మద్దతు కొనసాగుతుండటంతో నెల నెల మామూళ్లు దందుకొంటున్న ఎక్సైజ్ టాస్క్ అధికారులు కన్నెత్తి చూడడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## - మద్యం మత్తులో యవకులు, కార్మికులు

గ్రామాల్లో అనుమతిలేని మద్యం దుకాణాలు ఒక్కొక్క గ్రామంలో సుమారు సాయంత్రం 6 నుండి అర్ధరాత్రి వరకు సమయపాలన లేకుండా కొనసాగుతున్నాయని అంటున్నారు. గ్రామాల్లో దినమంతా పనిచేసిన కూలీలు దినమంతా పనిచేయగా వచ్చిన డబ్బులతో గ్రామంలోనే మద్యం దుకాణం ఉండడంతో మద్యానికి బానిసై పూర్తి డబ్బు ఖర్చు చేస్తుండడంతో రెక్కాడితే గాని డొక్కానిండని కుటుంబాల మహిళలు ఎక్సైజ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జల్సా యువకులు సైతం మద్యానికి బానిసై తల్లిదండ్రుల ఆదేశాలను పక్కకు పెట్టి చదువుకు దూరమవుతున్నారని, వెంటనే గ్రామాల్లోని అనుమతి లేని మద్యం దుకాణాలను అధికారులు మూసివేయించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. దీని పై స్థానిక ఎక్సైజ్ సిఐ ని వివరణ కోరగా స్పందించ లేదు.